# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 30-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:83 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కోర్టులో ట్రంప్ కు ఎదురుదెబ్బ...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న దూకుడు వాణిజ్య విధానాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వివాదాస్పద 'లిబరేషన్ డే' పేరిట దిగుమతి సుంకాలను విధించేందుకు ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా వాణిజ్య న్యాయస్థానం నిలిపివేసింది. ఈ సుంకాల విధింపులో అధ్యక్షుడు తన అధికార పరిధిని అతిక్రమించారని కోర్టు స్పష్టం చేసింది.

## ఇంతకీ ఆ రాజు గారి వారసులు ఎవరు

చారిత్రక యోధుడు రాణా పూంజా విగ్రహావిష్కరణ రాజస్థాన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఆయన వారసత్వం, ముఖ్యంగా విగ్రహంలోని వస్త్రధారణపై రాజ్‌పుత్‌లు, స్థానిక గిరిజన భిల్లు వర్గాల మధ్య భగ్గుమన్నాయి. గురువారం చిత్తోర్‌గఢ్‌లో ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఆవిష్కరించిన విగ్రహంలో రాణా పూంజా విగ్రహం కూడా ఉండగా, ఆయనను ధోతీ ధరించి, విల్లంబులు చేతబట్టిన యోధుడిగా చిత్రీకరించడం వివాదానికి ఆజ్యం పోసింది.

## దేశ రక్షణకు "మేకిన్ ఇండియా" కీలకం

- పీఓకే ప్రజలు మనవారే, భారత్‌తో బలమైన బంధాలున్నాయన్న రాజ్‌నాథ్ సింగ్
- పీఓకే త్వరలోనే రాజకీయంగా భారత్‌లో ఏకమవుతుందని ధీమా వ్యక్తం చేసిన రక్షణ మంత్రి
- "ఆపరేషన్ సిందూర్"తో మన దేశీయ వ్యవస్థల శక్తి ప్రపంచానికి తెలిసిందన్న వ్యాఖ్య


15


15

# దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదు..


## ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదు...

- ట్రంప్ బెదిరింపులకు మోదీ తలొగ్గారన్న రేవంత్ రెడ్డి
- పాక్‌తో యుద్ధం మధ్యలోనే ఎందుకు ఆపారంటూ నిలదీత
- ట్రంప్ కు భయపడి యుద్ధం ఆపారు...
- మోదీ కాలం చెల్లిన రూపాయి
- దేశ ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల దగ్గర పెట్టారంటూ ఆగ్రహం
- పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరించాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే29,(నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి, పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ప్రధాని మోదీ అర్ధాంతరంగా నిలిపివేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ భద్రత విషయంలో ప్రధాని మోదీ తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. గురువారం మేడ్చల్ నియోజకవర్గంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై హింద్ యాత్ర' అనంతరం నిజాంపేటలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు.

## పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం

-తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం
-పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం
- సిక్కిం 50వ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో వర్చువల్‌గా ప్రధాని ప్రసంగం


15

## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు లష్కరే ఉగ్రవాదుల లొంగుబాటు


15

- షోపియాన్ జిల్లా బస్కుచాన్ ప్రాంతంలో భద్రతా అధికారులకు లొంగిపోయిన టెర్రరిస్టులు
-వారి నుంచి రెండు ఏకే 56 రైఫిళ్లు, 4 మ్యాగజైన్లు, 2 హ్యాండ్ గ్రనేడ్లు స్వాధీనం

## 44 స్పెషల్ రైళ్లు ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే


15

-జూన్ 1 నుంచి వీక్లీ స్పెషల్ రైళ్లను ఏర్పాటు చేసిన దక్షిణ మధ్య రైల్వే
-ప్రయాణికులు రద్దీ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడి


## ప్రముఖ సినీ నటుడు రాజేశ్ కన్నుమూత

150కి పైగా సినిమాల్లో నటించిన రాజేశ్
కె.బాలచందర్ సినిమాతో వెండితెరకు పరిచయం



దక్షిణాది సినీ పరిశ్రమలో తన విలక్షణ నటనతో చెరగని ముద్ర వేసిన సీనియర్ నటుడు రాజేశ్ (75) కన్నుమూశారు. చెన్నై రామాపురంలోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 150కి పైగా చిత్రాల్లో నటించి, తనదైన శైలితో ప్రేక్షకుల మదిలో స్థానం సంపాదించుకున్న రాజేశ్ మరణం తమిళ చిత్రసీమకు తీరని లోటు అని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి


8

-9 కోట్ల 49 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణం,
-విక్రమార్క పైన బంతిపూలు చల్లుతూ అభిమానాన్ని చాటిన శ్రేణులు

## ఇందిరమ్మ అమృతం పథకం


8

- ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవం
- ఎంపీ బలరాంనాయక్
- శాసనసభ్యులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు కోరం కనకయ్య
- ప్రభుత్వ ఫలాలు పల్లె ప్రాంతాలకు సక్రమంగా అందాలి
- మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

## మహారాష్ట్రలో కొవిడ్ సమయంలో వైద్యుడి అమానుషం..

-మహిళా రోగిని చంపేయాలని మరో డాక్టర్‌కు ఆదేశం
-బెడ్ల కొరత కారణమంటూ ఫోన్ సంభాషణ


15

## ఆపరేషన్ సిందూర్‌ను బీజేపీ రాజకీయం చేస్తోంది


15

- పశ్చిమ బెంగాల్ టీఎంసీ ప్రభుత్వం అవినీతిమయం, క్రూరమైనదన్న ప్రధాని మోదీ
- రాష్ట్రంలో హింస, అరాచకం, నిరుద్యోగం పెరిగాయని విమర్శ
-ప్రధాని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ
- రేపు ఎన్నికలు నిర్వహించినా మేం రెడీ అంటూ ప్రధానికి సవాల్

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మధ్య మాటల తూటాలు పేలాయి. అలీపుర్‌దువార్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో నిర్లక్ష్యం తగదు

-ఉమ్మడి వరంగల్ కలెక్టర్ల పనితీరుపై మంత్రి పొంగులేటి తీవ్ర అసంతృప్తి
- జూన్ 6 నాటికి లబ్ధిదారుల జాబితా, ప్రొసీడింగ్స్ కాపీలు సిద్ధం చేయాలని ఆదేశం
-నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచన


15

## ఫోన్ ట్యాపింగ్ కేసు...

ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట


15




## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కడపలో ముగిసిన టీడీపీ మహానాడు
- ముగింపు సభలో చంద్రబాబు ప్రసంగం
- ఆర్థిక ఉగ్రవాదులపై 'ఆపరేషన్ క్లీన్ పొలిటిక్స్' కు పిలుపు
- కడప మహానాడు వేదికగా గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు

# రాజీ మార్గమే-రాజ మార్గం...

### - అందరికి న్యాయం- అందుబాటులో న్యాయం
### -జాతీయ లోక్ అదాలత్,చెక్ బౌన్స్ కేసుల పరిష్కార ప్రత్యేక లోక్ అదాలత్

చౌటుప్పల్,మే29 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి గురువారం చౌటుప్పల్, నారాయణపురం, పోచంపల్లి మరియు చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ వారితో సమావేశం నిర్వహించి,చౌటుప్పల్ కోర్టు ప్రాంగణములలో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ బెంచీ 14.6.2025 వరకు ప్రతీరోజు నిర్వహించబడునని తెలుపుతూ దానికి తగు సూచనలు,తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని ఆదేశించారు. రాజీ చేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలనా కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,ఎక్సైజ్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు మరియు



కోర్టు వరకు రాకుండా ఉన్న బ్యాంకు,చిట్ ఫండ్, టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు,ప్రి లిటిగేషన్ కేసులు మరియు పెండింగులో ఉన్న కేసులును కూడా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీలు లేని తీర్పును పొంది సమయాన్ని,డబ్బును ఆదా చేసుకోవచ్చని విజ్ఞప్తి చేశారు.

# హర్ష టొయోటా కార్ షోరూం ప్రారంభం






### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 29(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక తెలంగాణా హోటల్ వద్ద హర్ష టయోటా కార్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూంను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా హాజరై ఈ షోరూంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భువనగిరి భువనగిరి పట్టణ కేంద్రంలో టొయోటా లాంటి పెద్ద పెద్ద షోరూంలు రావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.టయోటా కార్ ఉన్నా వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సర్వీసింగ్ హైదరాబాద్ వెళ్లే అవసరం లేదు.ఇక్కడే సర్వీసింగ్ చేసుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమం షోరూం టికెఎం ఆఫ్ఆర్ అవతార్ సింగ్,ప్రశాంత్ సేల్స్ విపి.బాల కృష్ణ రెడ్డి, సుమంత్,ఏజిఎం.స్వామి,యుటార్ట్ జిఎం.రాంబాబు సర్వీస్ మేనేజర్,సతీష్,భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బాబు రావు,బిస్కోంట్ల సత్య నారాయణ,తాడూరి నర్సింహా,కృష్ణ యాదవ్,చిన్నం శ్రీను తదితరులు పాల్గున్నారు.

# ఎస్.లింగోటం గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

చౌటుప్పల్,మే29 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలంలోని ఎస్. లింగోటం గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డా:ఎం సుజాత,డా.కే వాణిశ్రీ గార్లు వ్యవసాయం లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతులు మరియు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం ఎరువులు,పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం, సాగునీటిని ఆదా చేసే మార్గాలను మరియు పంట మార్పిడి,చెట్లను పెంచుట వరి,పత్తి మరియు కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి,మేలైన విత్తన వంగడాల గురించి,భూసారా పరీక్షల ప్రాముఖ్యత గురించి వివరించారు.వరి కొయ్యలను తగులబెట్టకుండా భూమిలో కలియ దున్నాలని తెలియజేశారు.ప్రతి రైతు భూసార పరీక్ష చేసుకోవాలని మరియు భూసారా పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలన్నారు. ముఖ్యంగా వరిలో సుడిదోమ నివారణకు కాలి బాటలు తీయడం, కాండం తొలిచే పురుగు నియంత్రణకు లింగాకర్షక బుట్టలు పెట్టడం,నాటిన 15 రోజుల లోపు గుళికలు



వేసుకోవటం,పత్తి లో రసం పీల్చే పురుగుల నివారణకు కాండం పూత పద్ధతి వంటి సస్యరక్షణ చర్యలు చెపట్టాలని తెలీయ జేశారు.మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు రైతు నమోదు కొరకు ఏఇవో (వ్యవసాయ విస్తరణ అధికారి)ని సంప్రదించి త్వరగా పూర్తి చేయాలన్నారు.పచ్చి రొట్ట ఎరువైన జీలుగ, విత్తనాలు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని వాటిని, వేసుకొని భూసారాన్ని పెంచు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.శంకరయ్య, ఉద్యాన శాఖ ఎఫ్ఓ హరీష్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ అంజయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపల్ బీజేపీ పార్టీ కార్యవర్గ సభ్యుల నియామకం

చౌటుప్పల్,మే29 నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కమిటీ ప్రకటించారు.ఉపాధ్యక్షులుగా పాలెం అశోక్ గౌడ్,గోశిక నీరజ నేత,నల్ల శివప్రసాద్ యాదవ్,గుండెబోయిన వేణు యాదవ్,వంగాల రమాకాంత్ గౌడ్ ప్రధాన కార్యదర్శులుగా తోకల సాయికుమార్ ముదిరాజ్,బుడ్డ సురేష్ కార్యదర్శులుగా ముత్యాల పుష్పారెడ్డి,పర్నే గాయత్రీ రెడ్డి,మలిగే రవి రజక,గోపన బోయిన లింగస్వామి యాదవ్ కోశాధికారిగా ఊదరి రంగయ్య మాదిగ గార్లను నియమించారుఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చినుకని మలేష్ యాదవ్,బాతరాజు సత్యం,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు,కట్ట కృష్ణ,ఆలె చిరంజీవి,దిండు భాస్కర్ గౌడ్,ఉడుగు వెంకటేశం గౌడ్,కాసుల వెంకటేశం గౌడ్,వనం ధనంజయ,కడారి



ఐలయ్య యాదవ్, కడవేరు పాండు, అమృతం దశరథ, పబ్బతి శేఖర్ గౌడ్,పబ్బు వంశీ,కంచర్ల వెంకట్ రెడ్డి,గుండపల్లి వెంకట్ రెడ్డి,పర్నే శేఖర్ రెడ్డి,ఒరగంటి భాను తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ బీజేపీ మున్సిపల్ ఉపాఅధ్యక్షులుగా గుండెబోయిన వేణు యాదవ్

చౌటుప్పల్,మే29(నిజం చెపుతాం)బీజేపీ చౌటుప్పల్ మున్సిపల్ నూతన కమిటీ విస్తరణలో భాగంగా గురువారం నూతన కమిటీని మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ప్రకటించారు.ఈ కమిటీలో భాగంగా బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షులుగా తంగడపల్లికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను నియమించి,నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గుండెబోయిన వేణు యాదవ్ మాట్లాడుతూ.. వారి ఎన్నికకు




సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజులలో బీజేపీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్,జిల్లా కార్యదర్శి చిరంజీవి,మండల అధ్యక్షులు కె. అశోక్,అసెంబ్లీ కన్వీనర్ డి.బిక్షం,రమణగోని శంకర్,కె.ఐలయ్య,బి.సత్యం,డి.భాస్కర్,కె.కృష్ణ, పి.వంశీ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండించిన ఆలేరు ఫోటోగ్రాఫర్లు

ఆలేరు మే 29 (నిజం చెపుతాం)మేడిపల్లిలో ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం నాడు మండల ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా స్టూడియోలు మూసివేసి ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ పెళ్లిళ్లలో ఫోటోగ్రాఫర్లు తన వృత్తి రీత్యా తన పని తాను చేసుకుంటూ ఉండగా కస్టమర్లకు సంబంధం లేకుండా ఇతర వ్యక్తులు వచ్చి మద్యం సేవించి మొబైల్ లో ఫోటోలు తీయాలని వాగ్వివాదానికి దిగుతూ అనుచిత వాక్యాలు మాట్లాడుతూ దాడులు చేస్తున్నారని అన్నారు.ఇలాంటి దాడులను అరికట్టి,దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయపురం నరసింహులు,ప్రధాన కార్యదర్శి కోల నరేష్,ఫోటోగ్రాఫర్లు ఇప్పకాయల ప్రభాకర్,శనిగరం




శ్రీనివాస్,ఆకుబత్తిని ప్రభాకర్,గుండు మధుసూదన్,సీసా రాజేష్,అశోక్, వెంగల్ దాసు శ్రీకాంత్,గంజి వెంకటేష్,చింతల ఉదయ్,వట్టపల్లి శివ,వినయ్,భరత్ కుమార్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాల పనితీరును పరిశీలించిన: ఇంచార్జి ఎంపీడీవో విజయభాస్కర్

మునుగోడు మే 29 (నిజం న్యూస్): మునుగోడు మండలం రత్తిపల్లి గ్రామంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు .... గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇన్చార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్ గ్రామంలో ప్రతి వీధి వీధి తిరుగుతూ చెత్త వేస్తున్న ప్రదేశాలను గుర్తించి మరుగునీరు వీధిలో కి వస్తున్న ప్రదేశాలను గుర్తించి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది మరియు పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం జరగాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లిరత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్,గ్రామపంచాయతీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, వాటర్




మెన్ శంకరయ్య, గాదే లక్ష్మి, గాదే సైదమ్మ పాల్గొన్నారు...

# డబుల్ రోడ్లుగా మారనున్న మునుగోడు నియోజకవర్గం గ్రామీణ రోడ్లు

మునుగోడు మే 29 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల పెరుగుతున్న వాహనాల రద్దును దృష్టిలో పెట్టుకొనిలిఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో రూ.163 కోట్ల 85 లక్షలు నిధులు మంజూరు హర్షం వ్యక్తం చేస్తున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలుపెరుగుతున్న వాహనాల రద్దీనీ దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో రహదారులను 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు వెడల్పు పెంచాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనతో మొదటగా మునుగోడు నియోజకవర్గంలో 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు వెడల్పు పెంచుతూ జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వంరాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మునుగోడు నియోజకవర్గంలోనీ 43 రోడ్లకుపంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ - సిఆర్ఆర్ 2024-25 నిధుల నుండి రూ.163 కోట్ల 85 లక్షలు మంజూరు చేయించిన లిమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టెండర్లు పిలిచి,త్వరలో పనులు ప్రారంభించనున్న పంచాయతీరాజ్ అధికారులు లిగ్రామాల వారిగా రోడ్ల వెడల్పుకు మంజూరు కావడం జరిగింది...

# బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ నీ కలిసిన సుధీర్ కుమార్



ఆలేరు మే 29 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెంకు చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగదారి సుధీర్ కుమార్ గురువారం హైదరాబాద్ తెలంగాణ భవన్లో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ నీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలపై చర్చించడం జరిగింది.

# మేడిపల్లిలో ఫోటో గ్రాఫర్ పై దాడిని ఖండిస్తూ

### - సంస్థాన్ నారాయణపురంలో ఫోటో గ్రాఫర్స్ నిరసన

సంస్థాన్ నారాయణపురం,మే 29,(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఓరుగంటి లింగస్వామి,ఆధ్వర్యంలో మేడిపల్లిలో ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ స్థానిక చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి మొబైల్ లో ఫోటో తీయాలని కోరుడంతో ఫోటో గ్రాఫర్ తన వృత్తి తాను చేసుకుంటూ ఉన్న సమయంలో ఫోటో తీయలేదని మద్యం సేవించి ఫోటో గ్రాపర్ మీదకు వచ్చి ఫోటోగ్రాఫర్స్ పై అనుచిత వాక్యలు చేసి మాట్లాడుతూ దాడి చేయడం జరిగింది.ఇలాంటి దాడులను అరికట్టి దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఫోటోగ్రాఫర్స్ తరపున కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో



నారాయణపురం ఫోటోగ్రాఫర్స్,వీడియో గ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షులు పాలకూర్ల యాదయ్య,ప్రధాన కార్యదర్శి పాషా,చిలివేరు శంకర్,చిలువేరు శేఖర్,చిలువేరు సాయిబాబా,నీళ్ల రాజు,గంగాపురం సాయి గౌడ్,గడ్డం రాజు,మొగుదాల ప్రదీప్,నీళ్ల కిరణ్,వంగరి సాయి, బొంగు మధు,విరమళ్ల శ్రవణ్,గంటిల సాయి తదితరులు,పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డబ్ల్యూహెచ్ఓ అధికారి



మోటకొండూరు: మే 29(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్వేలన్స్ మెడికల్ ఆఫీసర్(డబ్ల్యూహెచ్ఓ) డాక్టర్ హజహర్ మీజిల్స్ కేసు వెరిఫికేషన్ నిమిత్తం సందర్శించినారు. ఈ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మోజస్ రాజ్, సూపర్వైజర్ సుగుణ, నర్సింగ్ ఆఫీసర్ కవిత, ఆరోగ్య కార్యకర్తలు కృష్ణ,సైదులు,ధనమ్మ, ఆరోగ్య కార్యకర్తలు ఐలమ్మ,మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదం తప్ప బిజెపికి ప్రజా సమస్యలు పట్టవు

### - మునుగోడు 15వ సిపిఐ మండల మహాసభకు హాజరైన సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మునుగోడు మే 29 (నిజం న్యూస్):భారతదేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించడమే తప్ప దేశ ప్రజల సమస్యలు బిజెపి ప్రభుత్వానికి పట్టవని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ఆరోపించారు గురువారం సిపిఐ 15వ మహాసభను మండలంలోని సింగారం గ్రామంలో ఏర్పాటు చేశారు ఈ మహాసభకు ఆయనతోపాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరయ్యారు ముందుగా అమరజీవి కామ్రేడ్ జినుకుంట్ల సాయిలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. దేశంలో బిజెపి ఎంఐఎం సహకారంతోనే మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఎంఐఎం పార్టీకి బిజెపికి లోపాయికరంగా ఒప్పందాలు ఉన్నాయని అన్నారు. గత కొన్ని రోజులుగా నక్సలైట్ల స్థావరాలు పై గురిపెట్టి విదేశీ శత్రువుల మీద దాడి మాదిరిగానే నక్సలైట్లను హతం చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపికి ప్రతిపక్షంలో ఉన్న వైయస్సార్సీపీకి ఈ రెండు బిజెపి సపోర్ట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా ఆంధ్రాలో కొత్త భనక చర్ల ప్రాజెక్టు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడం దారుణం అన్నారు. తెలంగాణ రాష్టానికి నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రంలో నూతనంగా నిర్మించబోయే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఉన్న బిజెపి సహకరించడం లేదని పేర్కొన్నారు. బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీతో లౌకికవాదంగా సిపిఐ పనిచేస్తుందని అన్నారు. యురోనియం కోసమే నక్సల్స్ పై దాడి. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం. ఖమ్మం భద్రాచలం చత్తీస్గడ్ అడవులలో యురోనియా తవ్వకాల కోసం అడవిలో ఉన్న నక్సల్స్ ను ఏకతాటిగా బిజెపి ప్రభుత్వం హతం చేస్తున్నారని అన్నారు. నక్సల్స్ ని హతమార్చకుండా ప్రజా సంఘాలతో బిజెపి ప్రభుత్వం చర్చలు జరపాలని అన్నారు. గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ సంస్థలను సపోర్ట్ చేస్తూ దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. దేశంలో ఉన్న మౌలిక సమస్యలు నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుండా సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా మత విద్వేషాల పరిపాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు రైతులకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం వ్యవసాయ చట్టాలు తీసుకువస్తే దేశవ్యాప్తంగా రైతాంగం కదిలి ఢిల్లీలో ఆరు నెలల పాటు ధర్నాలు రాస్తారోకాలు చేయడం వల్ల మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. సిపిఐ 100 సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లాలో రావి నారాయణరెడ్డి సాకలి ఐలమ్మ ఇలా అనేకమంది అసమాన త్యాగాలు చేశారని అన్నారు నల్లగొండ జిల్లా అనగానే ఎర్రజెండా కేంద్రంగా భారతదేశంలో నల్లగొండ జిల్లా ప్రసిద్ధి గాంచిందని అన్నారు నల్గొండ జిల్లాలో మునుగోడు నియోజకవర్గం కూడా అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలు అసమాన త్యాగాలతో ముందుకు పోతున్నారని అన్నారు. ప్రస్తుతం రాజకీయ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ మారుతున్న



పరిస్థితి ఎర్రజెండాను పట్టిన ప్రతి నిరుపేద కార్యకర్తలు పార్టీలు మారకుండా నిరుపేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాను పట్టుకొని నీతి నిజాయితీగా పనిచేస్తున్నారని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించాలని అన్నారు. ఈ సమావేశం మండల కార్యవర్గ సభ్యుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ మండల మహాసభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కురుమిద్ది శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, బులుగురి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, బొమ్మర గోని లాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య,మండల సహాయ కార్యదర్శి మందుల పాండు, మండల కార్యవర్గ సభ్యులు బండమీది యాదయ్య, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాస్, వనం వెంకన్న, ఎండి జానీ, బులుగూరి వంశీకృష్ణ, బండారి శంకర్, తదితరులు పాల్గొన్నారు...

## ఆలేరు లో సామాజిక సమరసత వేదిక

ఆలేరు మే 29 (నిజం చెపుతాం)లోకమాత అహల్యాబాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి సందర్భంగా సామాజిక "సమరసత వేదిక" ఆధ్వర్యంలో మే 31వ తేదీ ఉదయం 10.00 గంటలకు ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయంలో క్రింది అంశాల్లో పోటీలు నిర్వహించబడనున్నాయి.ఈ పోటీలో పాల్గొన్న విజేతలకు వెంటనే బహుమతి ప్రదానం చేయడం జరుగుతుంది. పోటీలు నిర్వహించే అంశాలు: 01. చిత్రలేఖనం(గ్రామ దృశ్యం),02. తెలుగు సంవత్సరాలు(60) రాయాలి.,03. గోమాత గొప్పతనం (వ్యాసం) పోటీలు 3 స్థాయిల్లో ఉంటాయి. ప్రాథమిక (3,4,5 తరగతులు),మాధ్యమిక (6,7,8 తరగతులు),ఉన్నత (9,10 తరగతులు), ప్రతి స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు ఉంటాయి.ప్రథమ బహుమతి : రూ.300/- ,ద్వితీయ బహుమతి : రూ.200/- ఆసక్తి ఉన్నవారు పాల్గొనగలరు.ఎలాంటి ప్రవేశ రుసుము లేదనీ అందరూ పాల్గొనాలని నల్లగొండ విభాగ్ కో కన్వీనర్ బందిరాజుల శంకర్ అన్నారు.

## క్యాబినెట్ విస్తరణలో మాదిగలకు చోటివ్వాలి.. మోత్కుపల్లి నవీన్



రాజపేట,మే 29(నిజంచెపుతాం) రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోత్కుపల్లి నవీన్ కుమార్ అన్నారు.గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్రంలోని దళిత జనాభాలో 60 శాతం మాదిగలు ఉన్నారని సమాన ప్రాతినిథ్యం కోసం మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గం అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయాన్ని, సామాజిక స్ఫూర్తి నింపాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు కొరకు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం



మోటకొండూరు: మే 29 (నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఆడపు లలిత భర్త నరేష్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కొరకు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...నాకు ఇతనికి ఇద్దరు కుమార్తెలు నా భర్త నేను కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము మేము ఎస్సీ మాదిగ కుటుంబంలో పుట్టి మాకు ఉండడానికి ఇల్లు లేక దాదాపుగా ఎనిమిది సంవత్సరాల కిరాయి ఇంట్లోనే ఉంటున్నాం ప్రజాపాలనలో దరఖాస్తులో పేరు వచ్చింది,కానీ పరిశీలనలో తప్పుగా చూపించడంలో నా పేరు లేకుండా పోయింది దయచేసి మళ్లీ పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని స్థానిక ఎమ్మెల్యేకు ఎంపీడీవోకు గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయగలరని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడెపు విజయ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్,మాదిగ అడేపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట

### - మహెూత్సవంలో పాల్గొన్న ఒంటెద్దు నరసింహారెడ్డి

పాలకవీడు నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం, మూసివొడ్డు సింగారం గ్రామంలో ఈరోజు ... సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో ..బిఆర్ఎస్ రాష్ట్ర రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ ఒంటెద్దు నరసింహారెడ్డి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకీడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి గారు, మాజీ సర్పంచ్ బోయబోయిన వెంకటరమణ బిక్షం, పార్టీ అధ్యక్షులు, మల్లేపల్లి కోటయ్య, కొండల్, నాగిరెడ్డి లక్ష్మారెడ్డి, పసుపులేటి సైదులు, సతీష్,



మాజీ ఎంపిటిసి రామారావు, ఆలయ కమిటీ చైర్మన్లు వైస్ చైర్మన్లు సభ్యులు మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## జాతీయ బీసీ సంక్షేమ సంఘం 2వ వార్డు ఇన్చార్జి నియామకం



హుజూర్ నగర్ మే 29 నిజం చెపుతాం న్యూస్జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డ్ ఇన్చార్జిగా కొత్తూరి బ్రహ్మచారి గారని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు గురువారం పట్టణంలోని బీసీ భవన్లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తి అవుతున్న అనేక కులాలు నేటికీ అసెంబ్లీ పార్లమెంట్ లో కి అడుగుపెట్టలేదన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. గడపగడపకు బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివరిస్తూ వారిని చైతన్య పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, , పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వర్లు హుజూర్నగర్ వార్డు ఇన్చార్జులు యుగంధరాచారి, శెట్టి శ్రీనివాస్, కోలపాటి వెంకటేశ్వర్లుకర్నే కృష్ణ అన్నదానం గోపివట్టికూటి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులు నూతన వ్యవసాయ పద్ధతులు పాటించాలి

గరిడేపల్లి మే 29 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలంలోని పొనుగోడు మరియు పరెడ్డిగూడెం గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాబోయే వానకాలం పంటల సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కి మట్టిని సేకరించి విధానం, వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలను తెలిపారు. ఎరువులు ఒకే దఫా కాకుండా మూడు నాలుగు దఫాలుగా ఉపయోగించేలా రైతులు ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత,తదితర అంశాలపై రైతులకు తెలిపారు. అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, వివిధ పంటలలో చీడపీడల యజమాన్య పద్ధతులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారన్నారు. రైతులు దిగుబడులు పెంచుకోవడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలా అవసరం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. "పురాతన పద్ధతులతో పాటు తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం ద్వారా దిగుబడి




పెరుగుతుంది. తక్కువ ఖర్చుతో అధిక ఫలితాలు సాధించవచ్చు" అన్నారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయం, సమర్ధ నీటి వనరుల ఉపయోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ హెడ్ ఇన్చార్జి డి.నరేష్, భారతీయ వ్యవసాయ వరి పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సి.హెచ్. పద్మావతి, డాక్టర్ వి.మానస, కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ. కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి మనోజ్ కుమార్, కార్యదర్శి స్వప్న, ఇఫ్కో ఫీల్డ్ ఆఫీసర్, పంతజలి కంపనీ అధికారాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక శివాలయమునకు ధర్మకర్తల మండలి నియామక

హుజూర్ నగర్ మే 29 నిజం చెపుతాం న్యూస్ నోటిఫికేషన్ జారీ హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానమునకు ధర్మకర్తల మండలి నియామకమునకు ఆసియన్ ఓ ఎఫ్ ఎఫ్5/6518/2025, తేదీ. 27.05.2025 ద్వారా శ్రీయుత కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారి నుండి నోటిఫికేషన్ ఉత్తర్వులు వెలువడినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఆసక్తి గలవారు ఈనాటి నుండి 20 రోజులలోగా ధర్మకర్తల మండలి సభ్యుల నియామకమునకు శ్రీయుత సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది.

## వర్షాకాలం ని బట్టి మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి

మునుగోడు మే 29 (నిజం న్యూస్): వర్షాల కారణంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1నుండి జూన్,జులై,ఆగస్టు మూడు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యాన్ని ఒకే సారి పంపిణీ చేయనున్న ప్రభుత్వం అధికారుల ముందస్తు ఆదేశాలతో ఇప్పటికే అన్ని రేషన్ షాపులలో మూడు నెలల రేషన్ బియ్యం నిల్వ ఉండేలా ఏర్పాట్లు పూర్తి చేసుకున్న డీలర్ లుఒకే సారి పంపిణీ చేయాలని రేషన్ షాపు డీలర్లకు ఆదేశాలు జారీ చేసిన సివిల్ సప్లై అధికారులుఇప్పటికే రేషన్ షాపులకు చేరిన 3నెలలకు ఇవ్వాల్సిన సన్న బియ్యంపాత వారితో పాటు లికొత్త రేషన్ కార్డు దారులకు ఈ నెల నుండి సన్న బియ్యం పంపిణీ...



## హుజూర్నగర్ సిపిఐ మండల మండల కమిటీ ఏకగ్రవ ఎన్నిక

హుజూర్నగర్ 29 మే నిజం చెపుతాం న్యూస్ సిపిఐ మండల కమిటీ సమావేశం లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యుల్లావుల రాములు అధ్వర్యంలో హుజూర్నగర్ సిపిఐ కార్యాలయంలో గురువారం జరిగింది ఈ సందర్భంగా యుల్లావుల రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదు అన్నారు ఈరోజు ఎన్నుకున్న మండల కమిటీ సభ్యులు పార్టీని బలోపేతానికినూతన కార్యవర్గం కృషిచేయాలని కొరినారు నూతనమండల కమిటీ మండల కార్యదర్శిగా కందుల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా .ధనరాజ్ రెడ్డి లతో కార్యవర్గ సభ్యులుగా. సిహెచ్ కనకయ్య .శామ్సన్.



,మనోజ్. ఆనంద్ లను .ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు

# ఎరగాని గురవయ్య గౌడ్ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు

హుజూర్ నగర్ మే 29 నిజం చెపుతాం న్యూస్ రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువయ్య సింగిల్ విండో డైరెక్టర్ గా, కౌన్సిలర్ గా పనిచేసి, తన వార్డు పరిధిలోనే కాకుండా పట్టణ ప్రజలలో కూడా మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తనీ, అలాంటి వ్యక్తి మన నుంచి దూరం కావడం బాధాకర విషయం అని వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసినారు, కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ చిట్యాల అమర్నాథరెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి, వల్లభ దాస్ కృష్ణ గౌడకుకడపు మహేష్ గౌడ్, వల్లపు దాసు మహేష్ ,కందుల వెంకన్న, గుండు సామ్యేల్, కోల్లపూడి యోహాన్, వీరారెడ్డి, కొత్తూరు క్రాంతి కుమార్, చిన్న%శీ% శ్రీనివాసబంటు సైదులు శ్రీనివాస్



రెడ్డి,ఉద్దండు, నాగు నాయక్తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు...

**- ఎస్ ఐ చలికంటి నరేష్**

గరిడేపల్లి మే 29 (నిజం చెపుతాం) ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ చలికంటి నరేష్ తెలిపారు. గురువారం రోజు మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రధాన రహదారిపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమాలను తొలగించారు. ట్రాఫిక్ కు అడ్డంగా నిలిచే వాహనాలను తొలగించి, డ్రైవింగ్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ వయసులో వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని, ఒక్కసారి పట్టుబడితే మోటార్ వాహన చట్టం ప్రకారం 25 సంవత్సరాల వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం సాధ్యం కాదని హెచ్చరించారు. ప్రమాద నివారణ కోసం రోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మోటార్ సైకిల్, ఆటో, కార్లు వంటి వాహనాలు నడుపుతూ నిబంధనలు పాటించని వారిపై ఫైన్ లు విధించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.



ఓవర్ స్పీడ్, డ్రైవింగ్లో మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు. రోడ్డు సంకేతాలను పాటించాలి. ఫుట్‌పాత్ మీద పార్కింగ్ చేసిన వాహనాలను సీల్ చేస్తాం హెచ్చరించారు. రోడ్డుమీద ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నిబంధనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ సురేష్ రెడ్డి, యువరాజు, అవినాష్, ప్రశాంత్ కుమార్, గోపయ్య, సురేష్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

**- ఎంపీడీవో విజయ్ కుమార్**

జడ్చర్ల మే 29(నిజం చెపుతాం )మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే జడ్చర్ల మండలంలోని వివిధ గ్రామాలలో నిజమైన నిరుపేదల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని జడ్చర్ల మండల పరిషత్ అధికారి విజయ్ కుమార్ అన్నారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు



ప్రభుత్వం సూచనల మేరకు ఇండ్లు నిర్మించుకోవాలని ఆయన అన్నారు . మంజూరైన లబ్ధిదారులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు మంజూరైన ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటి దగ్గరికి అధికారులు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు వచ్చి యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని వారు అన్నారు అధికారులు వచ్చినప్పుడు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పూర్తి సమాచారం ఇవ్వాలని అన్నారు.

# లంబాడి లకు మంత్రి పదవి ఇవ్వాలి...

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ మే 29 (నిజం చెప్తాం) సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో నంగర లంబాడి హక్కుల పోరాటసమితి వ్యవస్థాపకుడు అధ్యక్షుడు గణేష్ నాయక్ మాట్లాడుతూ 10% వున్న లంబాడీ లకు మంత్రి పదవి ఇవ్వాలి 30 లక్షల మంది ఉన్న వాళ్ళని కాదని 3లక్షల మంది ఉన్న కొయ్య జాతి సీతక్క కు ఇస్తున్నాడు, మాకు మంత్రి పదవి ఇవ్వకుంటే రేవంత్ కి కోడిగుడ్లు, టమోటో లతో స్వాగతం పలుకుతాం అని చెప్పుకొచ్చారు, 22 నెలలు అయిన కూడా మమ్మల్ని పట్టించుకోవడం లేదు,గిరిజన శాఖ ఇవ్వకుంటే, కాంగ్రెస్ పార్టీ %ఎఎ% శాఖ లంబాడీల ఇవ్వాలి, లేదంటే మాత్రం జూన్ 8 న గాంధీ భవన్ ని ముట్టడి చేసేందుకు రాష్టం లో ఉన్న లంబాడీ



బిడ్డలకు పిలుపునిచ్చారు ఈ సమావేశం లో గణేష్ నాయక్, వెంకట్ బంజారా, పున్ని భాయ్, పరశురామ్ నాయక్, దేవీ, అనిత, వసంత, తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అధునాతన పంటల సాగు పై అవగాహన

మాడ్గుల మే 29(నిజం చెపుతాం): మండల పరిధిలోని సుద్దపల్లి గ్రామంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి చెప్పారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ మురళి రైతులతో మాట్లాడుతు రైతులు మార్కెట్టుకు అనుకూలంగా పంటలు పండించాలని పంట మార్పిడి చేయాలని అంతర పంటలు సాగు చేయాలని సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని జీవన ఎరువుల వాడకాన్ని పెంచాలని ముఖ్యంగా చెట్లను పెంచాలని తద్వారా పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని రసాయనిక ఎరువులను వాడొద్దని అవసరం మేరకే ఎరువులు వాడాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు జ్యోత్స్న, రాజేష్ నాయక్,గురు ప్రసాద్ ,భార్గవి, ప్రియాంక,అగ్రికల్చర్



యూనివర్సిటీ విద్యార్థులు కావ్య,మిలింద్,ఆయిల్ పామ్ కోఆర్డినేటర్ విక్రమ్,రైతులు వెంకటయ్య,వెంకటేశ్వర్లు, ప్రవీణ్,గ్యార వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ కార్యాలయాన్ని ప్రారంభించిన డైరెక్టర్

పంజాగుట్ట మే 29(నిజం చెప్తాం) నిమ్స్ ఆవరణలో విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ కార్యాలయాన్ని మెడికల్ సూపరిండెంట్ డా. నిమ్మ సత్యనారాయణ గారితో కలిసి డైరెక్టర్ నగరి భీరప్ప ప్రారంభించారు. ఇటీవల కాలంలో నిమ్స్ లో పెద్ద ఎత్తున ఉద్యోగులు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారికి ఒక కార్యాలయాన్ని కేటాయించాలని చాలా రోజుల నుండి ఈ సంక్షేమ సంఘ నాయకులు కోరుకుంటున్న నేపథ్యంలో వారికి నిమ్స్ సెక్యూరిటీ ఆఫీస్ పక్కన కార్యాలయాన్ని కేటాయించారు.ఈ సందర్బంగా డైరెక్టర్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు ఎమన్నా ఉంటే నా దృష్టికి వచ్చిన తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్ బాబు, రామరాజు శరత్ మాట్లాడుతూ ఎప్పటి నుండో మాకు కార్యాలయం ఏర్పాటుకు ఒక ఆఫీస్ స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నా, ప్రస్తుత డైరెక్టర్ భీరప్ప కేటాయించడం పై సంతోషాన్ని వ్యక్తం చెయ్యడమే కాకుండా సభ్యులందరి తరపున ధన్యవాదాలు



తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో డీన్ ప్రో. లీజా రాజశేఖర్ , ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ ప్రో. శాంతివీర్ సంఘ నాయకులు రామ రాజు, బ్రాందిన, నాగరాజు, జి. రమేష్ , పెద్ద ఎత్తున్న విశ్రాంత ఉద్యోగులు పాలుగోన్నారు.

# ఘనంగా నిర్వయించిన యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు.

శేరిలింగంపల్లి, మే 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ వైస్ ప్రెసిడెంట్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, అభిమానులు కాలనీవాసులు, అందరు అధిక సంఖ్యలో విచ్చేసి యువ నాయకునికి గజమాలతో సత్కరించి యువ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఉదయం నుండి ప్రారంభమైన అభిమానుల కోలాహలం తో డప్పు చప్పుళ్ళు, డీజే సౌండ్స్ తో భారీ క్రేన్ తో గజమాలతో సత్కరించి అనంతరం వేదిక వద్ద కి చేరిన రవియాదవ్ కి బి ఆర్ ఎస్ పార్టీనాయకులు, మహిళలు అభిమానులు ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బోకెలతో, పూలమాలలతో, శాలువా లతో సత్కరించి మొక్కలు, నోట్ బుక్ లు అందజేసి ఆయన నిండూ నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి అన్న సమారాధన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నేతలు వాలా హరీష్ రావు,



గోపరాజు శ్రీనివాస్ రావు, కదిలింది రోజా, బి ఎస్. ఎన్ కిరణ్ యాదవ్, శ్రీకాంత్, ఎర్రబెల్లి సతీష్ రావు, మియాపూర్ కేసీఆర్, రాష్ట్ర యువనేత రవీందర్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, పాత్రికేయులు, ప్రజా సంఘాల నేతలు, పలు పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానని తెలిపారు.

# కొద్దిపాటి వర్షంకి ఇలా ఉంది పరిస్థితి

శేరిలింగంపల్లి,మే 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి కాలనీలో అండర్ ఓవర్ బ్రిడ్జి లో చిన్నపాటి వర్షం కి నీళ్లు నిలిచిపోయాయి ఇగ రానున్న రోజులో బారివర్షాలు కురుస్తాయి. మాదాపూర్ చందా నాయక్ నాయక్ తాండ లో కూడా ఇదే పరిస్థితి రోడ్డులో వర్షపు నీళ్లు నిలిచిపోవడం వాహనాదరులకు చాలా ఇబంధులు కలిగిస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం వెంటనే చెర్య తీసుకొని వీటిని పూర్తి చేయాలి అని స్థానికులు కోరుతున్నారు.



# సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడానికి రూ.150 కోట్లు కేటాయించిన మలబార్ గ్రూప్...

శేరిలింగంపల్లి, మే 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – 'వరల్డ్ హంగర్ డే' సందర్భంగా, భారతదేశం మరియు జాంబియా దేశాల్లో ప్రతిరోజూ 70,000 భోజనాలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. మలబార్ 'హంగర్ ఫ్రీ వరల్డ్ పథకంలో భాగంగా 2025–26 సంవత్సరంలో మొత్తం 2.50 కోట్ల భోజనాలు ఉచితంగా అందించాలని నిర్ణయించారు.హంగర్ ఫ్రీ వరల్డ్' పథకం ప్రారంభించినప్పటి నుండి, గత 3 ఏళ్లలో, 25 కోట్ల భోజనాలు నిరుపేదలకు అందించబడ్డాయి.తమ వార్షిక సి.ఎస్.ఆర్ బడ్జెట్లో 60 శాతం నిధులను, నిరుపేదల ఆకలి తీర్చడం మరియు పేదరికాన్ని నిర్మూలించడానికి ఉద్దేశించిన కార్యక్రమాల కోసం మలబార్ గ్రూప్ కేటాయించింది. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి చేయాలనే మలబార్ గ్రూపు నిబద్ధతను బలోపేతం చేస్తుంది. మే 28, 2025: భారతదేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థ మరియు మలబార్ గోల్డ్, డైమండ్స్ యొక్క మాతృ సంస్థ అయిన మలబార్ గ్రూప్ తమ సి.ఎస్.ఆర్ కార్యక్రమాల కోసం 2025–26 సంవత్సరానికి గాను రూ.150 కోట్లు కేటాయించింది. ఆరోగ్య సంరక్షణ, విద్య ఆకలి తీర్చడం , పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ మరియు పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాల్లో తమ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుంది.2025 మే 28వ తేదీ నాడు న్యూఢిల్లీ, జనపథ్ లోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో జరిగిన ఒక కార్యక్రమంలో, 'వరల్డ్ హంగర్ డే'ని కూడా గుర్తు చేసుకుంటూ, నీతి ఆయోగ్ మాజీ సిఇఒ , జి–20 షెర్పా డాక్టర్ అమితాబ్ కాంత్ మలబార్ గ్రూప్ యొక్క తదుపరి దశ సిఎస్ఆర్ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్, మలబార్ గ్రూప్ వైస్ చైర్మన్ కె.పి. అబుల్ సలాం: మలబార్ గోల్డ్, డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ. ఆషర్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకం గురించి వ్యాఖ్యానిస్తూ, మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ,




"మలబార్ గ్రూప్, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ అనేది మా సంస్కృతిలో అంతర్భాగం. అంతేకాదు మా సంపాదనలో కొంతభాగాన్ని తిరిగి సమాజానికి ఇవ్వడాన్ని మేము నమ్ముతాము ఇకపై, మే 28వ తేదీని మా వార్షిక సి.ఎస్.ఆర్ దినోత్సవంగా నిర్ణయిస్తున్నాము: స్థిరమైన మరియు ప్రభావవంతమైన చర్యల ద్వారా పేదలకు అండగా నిలబడతామని మా ప్రతిజ్ఞను పునరుద్ఘాటిస్తున్నాము. మేము చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు మా శాశ్వత నిబద్ధతకు ప్రతిబింబం. మా వంతు కృషి మేము చేస్తున్నప్పుడు, ఈ మిషన్లో మరికొన్ని సంస్థలు చేరితే అధిక ప్రభావాన్ని సాధించవచ్చు. ఐక్యరాజ్య సమితి డేటా ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 295 మిలియన్ల మంది తీవ్రమైన ఆకలితో బాధపడుతున్నారని తెలుస్తోంది. దీనిపై తక్షణ చర్య ఎంతో అవసరం. ఈ ఆవశ్యకతే హంగర్ ఫ్రీ వరల్డ్ పథకం కింద మేము నిర్వహిస్తున్న భోజన పంపిణీ ప్రయత్నాలను నడిపిస్తుంది. ఆహార పంపిణీతో పాటు, సుస్థిరమైన మార్పును సాధించే దిశగా ఉత్పత్తిని పెంచడానికి, ఉద్యోగాలను –సృష్టించడానికి మరియు ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి సమిష్టి ప్రయత్నాలు ఈ సమయంలో ఎంతో అవసరం" అన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆర్కపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

**- సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్ళు తిరుపతిరెడ్డి..**

మాడ్గుల మే 29 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన తోలు దీవెన,సీత లక్ష్మమ్మల ఇండ్ల భూమి పూజలో గురువారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్ళు తిరుపతిరెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అధికారుల సూచనలు పాటిస్తూ ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో నిర్మించుకొని బిల్లులు పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వీరేష్,శివ, నరేష్,రాములు,సతీష్,శ్రీకాంత్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బోనాల ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని: సిఐ వెంకట రాములు...

గండిపేట్, మే 29 (నిజం చెపుతాం): బోనాల ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని లంగర్ హౌస్ సీఐ వెంకట రాములు పిలుపునిచ్చారు. గురువారము గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) ఆలయ కమిటీ సభ్యులు సిఐ నీ సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన గోల్కొండ కోట శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) బోనాల ఉత్సవాలు మొదటిరోజు లంగర్ హౌస్ లో ప్రారంభమవుతాయని అందుకోసం ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ కే. చంటిబాబు నాగులపల్లి శ్రీకాంత్, సింగ జోగి గిరి, అనిత, సంతోష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పసుపులేటి శ్రీనివాస్, ఆకుల చంద్రశేఖర్, సంతోష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# పనులు నాణ్యతగా చేపట్టాలి

**- టిపిసిసి కార్యదర్శి సూదిని రామిరెడ్డి...**

మాడ్గుల మే 29(నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, పెద్ద మాడ్గులలోని ప్రాథమిక పాఠశాల,నర్సాయపల్లి ప్రాథమిక పాఠశాలల కు మంజూరైన రెండు కోట్ల నిధులతో జరుగుతున్న పనులను టిపిసిసి కార్యదర్శి సూదిని రామిరెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ సూదిని సునీత కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,సీనియర్ నాయకులు సూదిని కోదండ వెంకట్ రెడ్డిలతో కలిసి మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను గురువారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యతగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు అధికారులకు సూచించినట్లు రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో కళ్ళు ముత్యపు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, మే 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ జన్మదిన సందర్భంగా ప్రశాంతి నగర్ లొ అభిమానుడు ఐన శ్రీనివాస్ తన ఇంటి దెగ్గర తోటి అభిమానులతో అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు పూర్తి చేశారు. ఇలాంటి పుట్టినరోజులు ఇంకెన్నో జరుపుకోవాలని హృదయపూర్వకంగా తెలియజేసారు.



# ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా లాలు నాయక్ నియమాపకం

మాడ్గుల, మే 29(నిజం చెపుతాం):మండల పరిధిలోని పడమటి తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జఠావత్ లాలు నాయక్,టీపిసిసి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్యనాయక్ ద్వారా అందిన ధ్రువీకరణ పత్రాన్ని గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివాసి మాడ్గుల మండలాధ్యక్షునిగా నియమితులైన లాలునాయక్ కు నియమాపక పత్రాన్ని గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో హైదరాబాదులో అందజేశారు.ఈ సందర్భంగా లాలూ నాయక్ మాట్లాడుతూ ఆదివాసీ మండలాధ్యక్షుడుగా నియమించిన బెల్లయ్య నాయక్ కు ,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు యాదారం వెంకటేశ్వర్ల గౌడ్,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి నా నియామకానికి సహకరించిన నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూదిని కొండల్ రెడ్డి,బాలు నాయక్,హరిలాల్,శేఖర్ గౌడ్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోనే బంగారు భవిత నాగు రావు నామాజీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 29 ( నిజం చెపుతాం)చదువుతానే వ్యక్తికి బంగారు భవిష్యత్తు ముడిపడి ఉందని ఎస్ ఎస్ కే సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.ఎస్ ఎస్ కే సమాజ్ ఉద్యోగ సంఘం దూల్ పేట ఆధ్వర్యంలో గురువారం ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు.ఎస్ ఎస్ సి,ఇంటర్,ఎంబిబిఎస్, ఐ ఐ టి లో ప్రతిభ చాటిన విద్యార్థులు పురస్కారాలు అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగురావు నామాజీ మాట్లాడుతు విద్యార్థులు చిన్నతనం నుంచే చదువులో రాణించాలని అన్నారు. మంచి చదువుతోనే బంగారు భవిష్యత్తు ముడిపడి ఉందని అన్నారు. అంతే కాకుండా క్షత్రియ సమాజ్ యువకులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.చదువులో ఇలాగే ప్రతిభ చూపి తల్లిదండ్రులకు సమాజానికీ మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ దూల్ పేట అధ్యక్షుడు కంలాపూర్ నాగురావు, నగరి నారాయణరావు, శ్రావణ్, లక్ష్మణ్ రావు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,కమలాపూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డ పెండ్లికి అర్థిక సహాయం

మాడ్గుల మే 29 (నిజం చెపుతాం):మండల పరిధిలోని అందుగుల గ్రామానికి చెందిన పంచాయతీ పరుశుద్ధ కార్మికురాలు పోతులపల్లి అరవింద కూతురి వివాహానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చెర్మెన్,తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన 10వేల రూపాయల అర్థిక సహాయాన్ని అదే గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు,బిఆర్ఎస్ యువ నాయకుడు చిత్తాపురం అనిల్ గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీశైలం గౌడ్,మాడ్గుల బిఆర్ఎస్ నాయకులు తెల్గమల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29 (నిజం చెపుతాం):నిజామాబాద్ నగర శివారులోని అర్సపల్లి, ఖానాపూర్ ల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రైస్ మిల్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కోనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యం, మిల్లింగ్ వివరాలను కలెక్టర్ అడిగి రైస్ మిల్ యాజమానులను అడిగి తెలుసుకున్నారు. మిల్లింగ్ చేసిన తర్వాత బియ్యం నిల్వ చేసే ప్రాంతాలను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున ధాన్యాన్ని కోనుగోలు కేంద్రాల నుంచి తరలించాలని మిల్లర్లకు సూచించారు.

# నిజామాబాద్ బంజారా సేవా సంఘం ఎన్నిక




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీహరి నాయక్ గురువారం ప్రకటించారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో జిల్లా నూతన అధ్యక్షుడిగా రామావత్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ పీర్ సింగ్ నాయక్ ఎన్నుకున్నారు. వీరికి నియమాక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని సూచించారు.

# జూన్ 2న మంజూరు పత్రాలు పంపిణీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29 (నిజం చెపుతాం):- యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ రామకృష్ణా రావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పథకంపై సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,23,764 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.



# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే విక్రయించాలి...

**- ఎస్ఐ వెంకటేశ్వర్లు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 29 ( నిజం చెపుతాం)నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అమ్మితే కేసులు నమోదు చేస్తామని టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు హెచ్చరించారు. జిల్లా కేంద్రం లో గురువారం ఎస్సై వెంకటేశ్వర్లు వ్యవసాయ అధికారి దినకర్ లు సంయుక్తంగా విత్తనాలు %ఽ% ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.



# వేవ్ యూని సెక్స్ సలూన్ నీ ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 29 (నిజం చెపుతాం) చిల్కానగర్ ప్రధాన రహదారిలో హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా వేవ్ యూనిసెక్స్ సెలూన్ నీ లాంఛనంగా ప్రారంభించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ప్రొప్రైటర్ రామ్ రెడ్డి ఏర్పాటు చేసిన వేవ్ యూని సెక్స్ సెలూన్ ని ప్రారంభించిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమ సొంత కాళ్లపై నిలబడాలని సొంత వ్యాపారం ఏర్పాటు చేసుకున్న రామ్ రెడ్డిని అభినందించారు.వ్యాపారం బాగా జరిగి అంచలంచలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్ శ్యామ్ బంటి, రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.



# డిఏ బకాయిలు చెల్లించాలి. తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 29(నిజం చెపుతాం) నారాయణఖేడ్ టౌన్ లో తపస్ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు దత్తత్రి సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన డిఏ బకాయిలు అన్నీ చెల్లించాలని,పాఠశాలలు ప్రారంభానికి ముందే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి నారాయణ ఖేడ్ వచ్చిన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.పీఆర్సీ గడువు ముగిసినందున ఉద్యోగులందరికి పీఆర్సీ ఇవ్వాలని, కోరారు. అలాగే ఉపాధ్యాయులు ప్రభుత్వ బడుల బలోపేతనికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా బాద్యులు చంద్రశేఖర్, మల్లయ్య స్వామి, సంజీవ్ కుమార్, రతన్ సింగ్, జగదీశ్వర్, కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఒక ప్రేమ కథ లఘుచిత్రము త్వరలో ప్రజల ముందుకు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 29 (నిజం చెపుతాం) గాడిరెడ్డి అనిత రెడ్డి సమర్పించు "ఒక ప్రేమ కథ "లఘు చిత్రాన్ని గాడిరెడ్డి కిషోర్ రెడ్డి,ఆనంద నరసింహారెడ్డి అనిల్ వేమూరి కలిసి సంయుక్తంగా ఈ చిత్రన్ని మెండిస్ బుక్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ఇట్టి లఘు చిత్రానికి రమేష్ మండే కెమెరామెన్, విజయ్ లక్ష్మణ్ కంది మ్యూజిక్ డైరెక్టర్, నన్నపురెడ్డి సౌండ్ ఇంజనీర్ భానుప్రసాద్ పోస్టర్ డిజైన్ వ్యవహారిస్తుండగా ఈ చిత్రానికి బి ఎస్ రాజు వర్మ, కథ మాటలు స్క్రీన్ ప్లే దర్శకత్వం వహించగా అఖిల్ మెట్ట హీరో గౌతమి హీరోయిన్లుగా ఆనంద నరసింహారెడ్డి నాగిరెడ్డి నరిమి మనీషా మౌనిక తదితరులు నటిస్తున్నారు ఇట్టి చిత్రాన్ని ఈనెల చివరి రోజున విడుదల చేస్తామని దర్శకుడు రాజవర్మ క్రియేటివ్ హెడ్ అనిల్ వేమూరి తెలిపారు,



# ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో దోస్త్ రెండవ దశ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 29 (నిజం చెబుతాం)ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం దోస్త్ 2025 ద్వారా రెండవ దశ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఇంటర్మీడియట్ లో పాసైన విద్యార్థులు లో మే 30 నుండి జూన్ 8వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయ్ కుమార్ తెలిపారు. బిఏ, బికాం బిఎస్సీ ఎంపిసి, ఎపిసిఎస్,బిజెడ్సి మొదలైన కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వెబ్ ఆప్షన్ లలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మొదటి ఫేజ్ లో కళాశాలలో సీట్ పొందిన విద్యార్థులు కళాశాలలో చేరే ఆసక్తి గల విద్యార్థులు ఉప్పల్ కూరగాయల మార్కెట్ వద్ద గల కళాశాల కార్యాలయంలో సంప్రదించగలరని దోస్త్ / అడ్మిషన్ల సమన్వయ కర్త జె. విశ్వనాథ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాల సిబ్బందిని 8985927019 ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.

# పిఎసిఎస్ సొసైటి ద్వారా రైతులకు జిలుగ విత్తనాలు పంపిణీ

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 29(నిజం చెపుతాం)సిర్గాపూర్ మండల పరిధిలోని బొక్కస్ గావ్ గ్రామంలోని పిఎసిఎస్ సొసైటీ ద్వారా గురువారం రైతులకు నాణ్యమైన జిలుగ విత్తనాలను రైతులకు అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని అధికారులకు సూచించారు అలాగే ఫెర్టిలైజర్ దుకాణా దారులు కూడా రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ అధికారులు నూతన్ కుమార్,మనీష్ పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యాదవ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు,మోహన్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి సొసైటీ ఛైర్మెన్, జైరాజ్,కృష్ణ,శ్యామ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు



# గుడు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం

## - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 29 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గంసిర్గాపూర్ మండల పరిదిలోని1. లక్ష్మణ్ నాయక్ తాండ 2. విఠల్ నాయక్ తండ 3.సిర్గాపూర్ మండల కేంద్రంలో కడ్పల్,5.కాజాపూర్,6.పోచపూర్,7.గోసాయిపల్లి,8.నల్లవాగు,( గామంలో గురువారం రోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలనే ఉద్దేశంలో భాగంగా గురువారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్రంలోనీ ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని వారు అన్నారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే అన్నారు. ఆర్థిక అవరోధాలు ఉన్న ప్రతి ఇంట సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన అభయ హస్త మహనీయులన్నీ తూచా తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చినవని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే గారితో అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ చంద్ర తివారి, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ అంకుష్ ,ఎంపిడిఓ మల్సూర్ నాయక్,పంచాయతీ కార్యదర్శులు,యాదవ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మనీష్ పాటిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాజేందర్ పాటిల్,స్వప్న మాజీ సర్పంచ్,విట్టల్ రెడ్డి,కృష్ణ ఎస్సి సేల్ నాయకులు,శీను పాటిల్ మాజీ సర్పంచ్,తుకారాం నాయక్, సంగ్రామ్ నాయక్, శీను నాయక్, జమీల్ మైనార్టీ నాయకులు,సందీప్ సెట్,సాయిలు, కాశీనాథ్, పండరి నాథ్, పండరి మాజీ ఉపసర్పంచ్, రమ్



కిషన్, కిషన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రమేష్, విరచారి,కృష్ణమూర్తి,లక్ష్మయ్య,నరేందర్, భారత్ నాయక్,రాజు, ఉప్పరి విఠల్,సునీల్, శ్యామ్ ముదిరాజ్, తరుణ్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,కడ్పల్,సిర్గపూర్,తండలు,కజాపూర్,పోచపూర్,గోసాయిపల్లీ,నాల్లవాగు, సంబంధించిన ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు, మహిళలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిద్దాం, నాణ్యమైన విద్యను ఉచితంగా పొందుదాం..

## - తల్లిదండ్రులకు టిఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ మండల కమిటీ విజ్ఞప్తి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 29(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం జుజాల్పుర్ గ్రామం నందు గురువారం టిఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ మండల నాయకులు ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు గత ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వ బడి మూత పడడం తో పిల్లలను ఆటో లల్లో నారాయణఖేడ్ కి పంపిస్తున్నామని తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేశారు మా ఊరు బడి లో టీచర్లను నియమిస్తే మా పిల్లలను ఊరి బడికే పంపుతామన్నారు.గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, నిర్వహించబడుతున్న వివిధ కార్యక్రమాల తో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటుపుస్తకాలు రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, రాగి జావ అందించ బడుతుందని , విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు జుజాల్పుర్ గ్రామ పెద్దలు జైపాల్ రెడ్డి తదితరులు వివరించారు.పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారనిచదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. అయినా సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పనకు కృషి జరుగుతోంది. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. విశాలమైన తరగతి గదులు, ఆటస్థలాలు, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతోపాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుంది. పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయి. మన పిల్లలను మన ఊరి బడిలోనే



చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుంది. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా కార్యదర్శులు ఏషప్ప, మడుపతి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్, నాయకులు యాదయ్య, శ్యామ్ రావు తెలియజేశారు.

# మౌలిక సదుపాయాలకు పెద్ద పీఠం

## - 27 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 29 (నిజం చెబుతాం)కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణం పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా , పనుల్లో నాణ్యత పాటించాలని నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా కాలనీ సభ్యులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని రాఘవేంద్ర నగర్ కాలనీలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో కాలనీ అసోసియేషన్ సభ్యులకు అతి త్వరలో సీసీ రోడ్డు అందుబాటులోకి తెచ్చే విధంగా అన్ని చర్యలు



చేపడుతున్నామని తెలిపారు చిల్కానగర్ డివిజన్లో గత నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 90 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయని తెలుపుతూ ముఖ్యంగా ఈ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న మా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీ ఈ



వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాణాల నారాయణరెడ్డి, కోకొండ జగన్, శ్యామ్, రాఘవేందర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కౌశిక్, సోమేశ్, ఉదయ్, డాక్టర్ శ్రీనివాస్ , మొదలగువారు పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసమే క్షేత్రపాలకుడైన కాల భైరవుడు

## - కాలభైరవ ఉపాసకులు బాలకృష్ణ పంతులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 29 ( నిజం చెప్పుతాం ) ఉప్పల్ భగయత్ లో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో ప్రతి నెల అష్టమి పౌర్ణమి అమావాస్య ల సందర్భంగా విశేష హెూమాలు అభిషేకాలు పూజలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయి, స్వయంగా వెలిసిన కాలభైరవ స్వామి నీ అధిక సంఖ్యలో భక్తులు గుమ్మడి వత్తులు వెలిగించి వారి కోరికలను స్వామివారికి విన్నవించుకొని మొక్కినచో కోరికలు నెరవేర్చే కాలభైరవ స్వామిగా విలాసిల్లుతున్న ఆ దేవున్ని దర్శించుకుని స్వామివారికి విశేష పూజలను ఆచరించి స్వామివారి దీవెనలతో పాటు తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్రతి అమావాస్యకి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని చెప్పారు, ముఖ్యంగా స్వామివారి దర్శనానికి రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు స్వామిని దర్శించుకుని వారి కోరికలు నెరవేరినట్టుగా చెప్తారు స్వామివారి దర్శనానికి నల్లగొండ వరంగల్ మహబూబ్నగర్ మెదక్ సిద్దిపేట తదితర ప్రాంతాల నుంచి కూడా స్వామివారి దర్శనానికి ఈ ప్రత్యేక దినాలలో వస్తారని చెప్పారు, ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు కాలభైరవ స్వామి ఆలయంలో విశేష హెూమంలో గత వైశాఖ అమావాస్య సందర్భంగా విశేష హెూమములో 26 జంటలు పాల్గొనట్టుగా ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు అత్యధిక సంఖ్యలో అభిషేకంలో భక్తజనులు పాల్గొని ఆశీర్వాదాలు అందుకున్నారని తెలిపారు, వైశాఖ మాస అమావాస్య సందర్భంగా ఉప్పల్ సబ్ రిజిస్టర్ పాల్గొని గుమ్మడి వత్తులు వెలిగించి స్వామివారి అభిషేకంలో పాల్గొని కాలభైరవ స్వామి ఆశీస్సులు అందుకున్న అనంతరం ఆలయ కమిటీ సన్మానాన్ని అందుకున్నారు అనంతరము తీర్థప్రసాదాలు అందుకున్నారు, అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులందరికీ అభిషేకానంతరము తీర్థ ప్రసాదాలు అందించారు సుమారు 8000 మంది భక్తులు అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామిని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారని 2500 భక్తులు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు ఆలయ కమిటీ సభ్యులు కంచమీది శివయ్య షామీర్పేట వినోద్ రెడ్డి కమ్మ లక్ష్మణ్ ఈగ సంతోష్ పొట్లూరి ఉపేందర్ రమాకాంత్ రెడ్డి బొమ్మల సుధాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి పూజల ప్రభాకర్, రెడ్డి గారి సంజీవరెడ్డి, చింతల నరసింహారెడ్డి ఏలూరు నరసింహారెడ్డి ఏం చంద్రారెడ్డి స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# దిగవంత మాజీ ఎమ్మెల్యే బండారి రాజారెడ్డి సంతాప సభ

**- బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఏర్పాటు**
**- బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 29 (నిజం చెపుతాం)నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ని కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో బ్రమ్మ కుమారిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , బ్రమ్మ కుమారులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు పద్ధతి ప్రకారమే కట్టాలని జిపి అధికారి




కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం (నిజం న్యూస్) మే29నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామ విలేజ్ లో గురువారం రోజున ఇందిరమ్మ ఇండ్లు గవర్నమెంట్ చెప్పిన ప్రకారమే కట్టుకోవాలని నర్సింగ్ రావు పల్లి జిపి అధికారి ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు చెప్పినారు మరియు ఇందిరమ్మ ఇండ్లను కొలతలు చేసుకొని కొలతల ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని ముగ్గు పోసిన ప్రకారమే కట్టుకోవాలని సూచించారు నరసింహులపల్లి గ్రామ పంచాయితీ అధికారి జ్యోతి మేడం చెప్పినారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జగన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ గౌడ్ వంచ సాయి రెడ్డి ఆర్ల కిరణ్ గైని లక్ష్మణ్ లో ద పోచయ్య మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# డిగ్రీ విద్యార్థిని, విద్యార్థులకు సువర్ణావకాశం



పాలేరు, మే 29 ( నిజం చెపుతాం న్యూస్ )ఇంటర్ విద్య పూర్తి చేసి డిగ్రీ చదవాలనుకునే పాలేరు నియోజకవర్గ విద్యార్థినీ, విద్యార్థులకు సువర్ణావకాశం. మన నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవి. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు మోడల్ డిగ్రీ కళాశాలలో చదివేందుకు దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా బోధన ఉంటుంది. సుమారు వందమంది బాలురకు, వందమంది బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కూడా కలదు. ఈ అవకాశాన్ని మన నియోజకవర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం.

# శ్రీ మహారాణి అహల్య బాయ్ హొల్కర్ జయంతి ఉత్సవాలు...





పాలేరు, మే 29 ( నిజం చెపుతాం న్యూస్ది. 29-5-2025న కాకరవాయి గ్రామంలో శ్రీ మహరాణి అహల్య భాయ్ హొల్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కో-కన్వీనర్ తమిర రజినీ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది చేనేత కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా డ్వాక్రా మహిళలతో మాట ముచ్చట కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెలపల్లి నరేంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి నలగట్టు ఉపేందర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొడ్డుపల్లి ప్రసాద్, నలగట్టు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఇందూరి మహేష్, సీనియర్ నాయకులు గుండా గోవర్ధన్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు గుండా ఆంజనేయులు, చేనేత సంఘం అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్, చేనేత కార్మికులు దాసరి జనార్ధన్, దికొండ లక్ష్మయ్య, గూడూరు ఉపేందర్, నల్లగట్టు నగేష్, దాసరి పాపయ్య,.జెల్ల పాపయ్య, దికొండా బిక్షం, మోత్కూరి వెంకటేశ్వర్లు, దికొండా వెంకన్న, దికొండా వెంకటేశ్వర్లు, జెల్ల వెంకన్న, యనగందుల లింగయ్య, పిండిప్రోలు భగవంత్, పిండిప్రోలు శ్రీరాములు, పొట్టబర్థిని గోవర్ధన్, జెల్ల సత్యం, ఏలెం నాగన్న, గూడూరు మల్సూర్, ఏలెం నాగరాజు, గూడూరు సత్యనారాయణ మరియు డ్వాక్రా మహిళలు తాటికొండ శోభ, పెనుగొండ ధనమ్మ, గుండా సువర్ణ, గూడూరు దేవి, కొలిశెట్టి మంగమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పై ముదిగొండ పోలీస్ ఉక్కుపాదం

**- నాలుగు బృందాలుగా ఏర్పడి మండలంలోని కిరాణా షాపులు తనిఖీలు.**
**- గంజాయితో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.**
**- సీఐ ఓ. మురళి.**



పాలేరు, మే 29 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ ఓ. మురళి అధర్యంలో అకస్మాత్తుగా నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మండల కేంద్రం ముదిగొండ లోని అన్ని కిరాణా షాపులు, పాన్ షాపులు, టీ స్టాళ్లు మొదలైన వాటిలో గంజాయి చాక్లెట్లు, పేపర్ రోల్స్ మొదలైన వాటిని తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ గంజాయి పై నిత్యం మా పోలీస్ నిఘా ఉంటుంది అని, గంజాయి తో పట్టుబడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని అన్నారు. గంజాయి సేవించే వారికి గాని, విక్రయించే వారికి గాని ఎవరైనా సాయ సాకారాలు అందిస్తే వారిపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అనంతరాములు, కృష్ణ ప్రసాద్, ట్రైనీ ఎస్సైలు హరిత, శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



పాలేరు, మే 29 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు ఆరెకోడు గ్రామానికి చెందిన అర్హులైన వారికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లపట్టాలను రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి జిల్లా క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ఆశీస్సులతో వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా పూర్తి చేసుకోవాలని నాయకులు సూచించారు. ప్రజా ప్రభుత్వం లో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని వారు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల జీవనశైలి, ఆరోగ్యం, పరిశుభ్రత అనే అంశంల పై అవగాహన






బోనకల్, మే 29. నిజం చెపుతాం:ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో భాస్కో సేవా కేంద్ర వారి సౌజన్యంతో మహిళల జీవనశైలి, ఆరోగ్యం, పరిశుభ్రత అనే అంశంపై మండలంలోని రామపురం గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ కరుణ మాట్లాడుతూ మహిళలు వారి యొక్క జీవన విధానంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి మహిళలకు వివరించారు, వారు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి, పాటించవలసిన పరిశుభ్రత గురించి తెలియజేశారు, ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తినీ మీరు పాటిస్తూ ప్రతి ఒక్క మహిళ తన ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తూ అదే విధంగా వారి కుటుంబం మొత్తాన్ని కూడా సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ నరేష్, ఆశ కార్యకర్త రేణుక, అంగన్వాడి టీచర్ నాగమణి, వి వో ఉమ, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల త్వరగా నిర్వహించాలి

**- బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండలం అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు డిమాండ్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు తెలంగాణ భవన్ నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో కుర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వం యొక్క డొల్లతనం బయట పడుతుంది అని అమావాస్యకు పున్నమికి ఎవరో ఒకరు వచ్చేనెల ఎన్నికలు ,ఆ పైన వచ్చేనెల ఎన్నికలు అని చెపుతూ పేపర్ స్టేట్మెంట్స్ ఇస్తూ పబ్బం గడుపుతున్నారు ఎలాగో అబద్ధాలు చెప్పి గద్దెను ఎక్కరూ,అమలు కానీ 420 హామీలు ఇచ్చి ప్రజలను తప్పు దోవ పట్టించారు గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు వారికి బుద్ధి చెప్పడం కాయం అని తెలిసి రోజుకి ఒకరు స్థానిక ఎన్నికల గురించి స్టేట్మెంట్స్ ఇస్తూ పబ్బం గడుపుకుంటున్నారూ రాబోయ్ కాలంలో వర్షా కాలం దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇకనైనా కనులు తెరిచి స్థానిక ఎన్నికలు త్వరగా నిర్వహించాలి లేనియదల మురికి కాలువలో నీరు పేరుకుపోయి,అనారోగ్యం కి ప్రజలు గురి అవుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కుంటారు అన్నారు ఏదైనా సమస్య ఉంది అని గ్రామ పంచాయతీ కార్యదర్శి గారిని కలిస్తే కనీసం వాడలో బ్లీచింగ్ చల్లే పరిస్థితి లేదు ,నిధులు లేవు అని చెప్తున్నారు తక్షణమే ప్రభుత్వం త్వరగా స్థానిక ఎన్నికలు నిర్వహించి , ప్రజల కష్టాలు తీర్చాలి అని అన్నారు ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మణుగూరు టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, ఎస్ సి సెల్ అధ్యక్షులు వేర్పుల సురేష్, బి సి సెల్ మణుగూరు మండల అధ్యక్షులు అక్కి నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి వెంకటయ్య, తాత రమణ, వడ్లూరి రాంబాబు,కంభంపాటి శ్రీను,దాసరి వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండలం యూత్ అధ్యక్షులు బోశెట్టి రవి ప్రసాద్, మరియు బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండలం సోషల్ మీడియా అధ్యక్షులు దేగల సంపత్ కుమార్ తదితరులు పాల్గొని డిమాండ్ చేశారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**- కిన్నెరసానిలో గిరిజనుల శక్తిని చాటిన శిక్షణ తరగతులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ శిక్షణ తరగతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసానిలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజనసామజిక వర్గానికి చెందిన మంత్రి ధనసరి సీతక్క (అనసూయ) ఆదివాసీ శాసనసభ్యులు గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు ఈ తరగతుల్లో గిరిజన నాయకుడు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివాసీ సమాజాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఆదివాసీల పట్ల ఆయనకున్న గౌరవం అభిమానం ఆయన మాటల్లో తేటతెల్లమైంది ఆదివాసీ హక్కులు వారి అభివృద్ధి ప్రభుత్వం అందిస్తున్న పథకాల సద్వినియోగంపై ఆయన స్పష్టంగా మాట్లాడారు ప్రజలలో అవగాహన పెరిగేలా నూతన ఆత్మవిశ్వాసం కలిగేలా ఆయన ప్రసంగం సాగింది పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ఆరోగ్యం భూమిహక్కులు ఉద్యోగావకాశాలు స్వయం ఉపాధి అవకాశాలను ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా అందిపుచ్చుకోవాలన్నారు ఈ శిక్షణ తరగతులు ఆదివాసీ నాయకత్వానికి బలాన్నిస్తాయన్నారు ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ శిక్షణ తరగతులు నాయకులకు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఆదివాసీ శాసనసభ్యులు గిరిజన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మద్ది ఉపేందర్ రెడ్డి మృతికి మంత్రి పొంగులేటి సంతాపం



పాలేరు, మే 29 ( నిజం చెప్పుతం న్యూస్) పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి గురువారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా కృషిచేశారని కొనియాడారు. పాలేరు నియోజకవర్గంలో తన గెలుపునకు శ్రమించారని అలాంటి నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని పేర్కొన్నారు. ఆయన అకాల మృతి తనకు తీవ్ర మనోవేదనను కలిగించిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థించారు.

# జీఎం సివిల్ గా పదోన్నతి

**- ధనసరి వెంకటేశ్వర్లుని ఘనంగా సత్కరించిన సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 29 (నిజం చెప్పుతం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా సివిల్ విభాగంలో వివిధ హోదాలలో పనిచేసి జీఎం సివిల్ గా కొత్తగూడెం బదిలీపై వెళుతున్న ధనసరి వెంకటేశ్వర్లుని మణుగూరు ఏరియా సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు గురువారం నాడు ఆయన కార్యాలయంలో గౌతమ బుద్ధుని ప్రతిమను అందజేసి శాలువా తో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి సివిల్ కాంట్రాక్ట్ కార్మిక నాయకులు అంగోత్ మంగీలాల్, కుంటా రవి లు మాట్లాడుతూ రెండు వేల పదిహేనులో సివిల్ యస్ ఈ గా మణుగూరులో బాధ్యతలు చేపట్టి అనంతరం డిజిఎం మరియు ఏజీఎం సివిల్ గా పదోన్నతులు సాధించి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ సివిల్ చీఫ్ గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరులో సింగరేణి ఉద్యోగులతో ఆయన మమేకమై పనిచేశారని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఏరియాలో సింగరేణి యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనేక కొత్త నిర్మాణాలకు, అంతర్గత రోడ్ల సకాలంలో నాణ్యతతో కూడిన పనులు పూర్తి చేయటంలో సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సిఎస్ ఆర్ నిధులతో సింగరేణి నిర్వాసిత మరియు ప్రభావిత గ్రామాలఅభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడంలో వివిధ ఫంక్షన్ హాల్ నిర్మాణాలు సకాలంలో ప్రారంభించి పూర్తి చేయడంలో స్థానిక పాఠశాలలకు ఎంతో విలువైన ఫర్నిచర్ అందజేయడంలో గోదావరి వరద ముంపు గ్రామాలకు సింగరేణి సహకారం అందజేయడంలో కరోనా సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలలో ఏరియా జిఎం లకు ఆయన వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. అదేవిధంగా ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ఎప్పటికప్పుడు సీఎం పిఎఫ్ లెక్కలు చూపటంలో అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఏదైనా కష్టం వస్తే నేనున్నానని ఆదుకోవడంలో ధనసరి వెంకటేశ్వర్లు పాత్ర ప్రశంసనీయమని వారు కొనియాడారు. సింగరేణి సివిల్ చీఫ్ గా సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులకు అన్ని విధాలుగా మేలు జరగనున్నదని వారు ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత ధనసరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఈ స్థాయికి ఎదగటానికి తల్లి సింగరేణి కారణమని అలాగే మణుగూరు అంటే తమకు మన ఊరు గానే భావిస్తాననీ ఈ ప్రాంత సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు కాంట్రాక్టర్లు భూ నిర్వాసితులు ప్రజలు తనకు అంతటి గౌరవాన్ని ఆప్యాయతను పంచారని వారికి ఎంతగానో రుణపడి ఉంటానని అన్నారు. తనకు అన్ని విధాలుగా ప్రోత్సహించిన ఏరియా జీఎం దుర్గం రాంచందర్ కి సహకరించిన అధికారులకు, సివిల్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట రవికుమార్, జి నాగేశ్వరరావు, కే గురుమూర్తి, వి శంకర్, ఎం సాంబశివరావు, జి సాయికుమార్, ఏ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ముందు విడ్డూరపు నాటకం

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తరఫున ప్రస్తావనగా మళ్లీ దాని పరిశీలనకై పంపడం ద్వారా ఢిల్లీలో ఒక వికటకాపు ప్రహసనం ఆవిష్కృతమవుతున్నది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి నిర్ణీత కాల వ్యవధిని నిర్ణయిస్తూ అదివరలో ఇచ్చిన తీర్పుపై వివరణ కోరుతూ ఈ ప్రస్తావన పంపడం మహా విడ్డూరపు నాటకం తప్ప మరొకటి కాదు. కోర్టు మొదట ఇచ్చింది% %నిరంకుశ ఏకపక్ష ఉత్తర్వు ఏమీ కాదు. అనేక తీర్పుల ద్వారా రూపొందిన సుస్థాపితమైన న్యాయసూత్రాల మార్గంలో వున్నదే.తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి వ్యవహరించిన తీరుపై అదివరలో సుప్రీం ఇచ్చిన ఆదేశాలపై 14 ప్రశ్నలు లేవనెత్తుతూ 143(1) అధికరణం కింద రాష్ట్రపతి ఈ ప్రస్తావన పంపించారు. శాసనసభ ఆమోదించిన 14 బిల్లులకు అంగీకార ముద్ర వేయకుండా గవర్నర్ అంతులేని జాప్యం చేయడంపై తమిళనాడు ప్రభుత్వమే కోర్టును ఆశ్రయించింది. రాజ్యాంగ నిర్మాతలూ వచ్చిన బిల్లులపై 'సాధ్యమైనంత తొందరగా' సంతకం చేయాలని గౌరవప్రదంగా పేర్కొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి





**- 9 కోట్ల 49 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ%శీ,**

**- విక్రమార్క్ పైన బంతిపూలు చల్లుతూ అభిమానాన్ని చాటిన శ్రేణులు**

బోనకల్, మే 29. నిజం చెప్పుతం:బోనకల్ మండలంలోని చిన్న బీరవల్లి, గార్లపాడు, బోనకల్ గ్రామాల్లో 9 కోట్ల 49 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మరమ్మత్తులు, బీటీ రోడ్డు నిర్మాణం కొరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. బంతిపూలు చల్లుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. బోనకల్ మండలం గార్లపాడు గ్రామం నుంచి వయా రామపురం మీదుగా నాగులవంచ గ్రామం వరకు 2 కోట్ల 23 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన చేశారు. అనంతరంబోనకల్ మండలం చిన్న బీరవల్లి గ్రామం నుంచి నారాయణపురం గ్రామం వరకు 4కోట్ల 50 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన చేశారు. బోనకల్ మండల కేంద్రానికి చేరుకొని బోనకల్ ఇందిరమ్మ డైరీ నుంచి రావినూతల గ్రామం వరకు 2కోట్ల 76 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించి మ్యాప్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, తహసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రమాదేవి, మాజీ జెడ్పిటిసి సుధీర్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, జిల్లా నాయకులు బిపి నాయక్, మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# బ్యాక్ హెచ్ఓఈ డీజిల్ షాపేల్ ప్రారంభం







**- యంత్రాల సద్వినియోగంతో సత్ఫలితాలు**

**- జెండా ఊపి ప్రారంభించిన ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 29 (నిజం చెప్పుతం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా మనుగురుఓసి ఎస్%డ%డి సెక్షన్ లో బ్యాక్ హెచ్ ఓ ఈ డీజిల్ షాపేల్ టాటా హిటాచి కంపెనీకి చెందిన 3 క్యూబిక్ మీటర్ బకెట్ కేపాసిటీ కలిగి 1.72 లక్షల రూపాయిలతో సింగరేణి యాజమాన్యం కొనుగోలు చేసిన 1 షావేల్ ను మణుగూరు ఏరియాకు కేటాయించగ ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ చేతుల మీదుగా పూజ కార్యక్రమాల అనంతరం జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం డి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... మన సంస్థ బొగ్గుకున్న డిమాండ్ కు తగ్గటు బొగ్గును సరఫరా చెయ్యాలంటే కార్మికుల శక్తికి తోడు యాంత్రిక శక్తి కూడా ఎంతో ముఖ్యం కాబట్టే యజమాన్యం కోట్లాది రూపాయిలు వెచ్చించి బొగ్గు ఉత్పత్తి లో కీలక పాత్ర పోషించే షావెల్స్ ను డంపర్లను కొనుగోలు చేయడం జరుగుతుంది. ఒక పది నిమిషాలు షావేల్ ఆగిపోతే దాని ప్రభావం ఉత్పత్తి పై ఎంతగానో పడుతుంది. పైగా ప్రస్తుతం మన సంస్థ భారీ వర్షాల ప్రభావంతో ఉత్పత్తి లోటులో ఉంది కాబట్టి ఆ లోటును పూడ్చుకుంటు వార్షిక లక్ష్యాన్ని సాధించాలంటే యంత్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగపర్చుకుంటూ మన ఏరియా ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రాజెక్ట్ అధికారి మణుగూరు ఓసీ శ్రీనివాస చారి డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ డిజిఎం (ఓసి స్టోర్స్) రామకృష్ణ మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కే శ్రీనివాస్ సేఫ్టీ ఆఫీసర్ ఎంఎన్ఓసి భాస్కర్ రావు సీనియర్ ఇంజనీర్ కిషన్ ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు మణుగూరు ఓసి ఏఐటియూసి %డ% ఐఎన్టియూసి పిట్ సెక్రటరీలు, మణుగూరు ఓసీ సంక్షేమ అధికారి సాయి శ్వేతా ఇతర అధికార□లు, ఉద్□గులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవం









**-తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**- ఎంపీ బలరాంనాయక్**

**- శాసనసభ్యులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు కోరం కనకయ్య**

**- భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్**

**- ప్రభుత్వ ఫలాలు పల్లె ప్రాంతాలకు సక్రమంగా అందాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 29 (నిజం చెప్పుతం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించిన ఇందిరమ్మ అమృతం పథకం కింద అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల కోసం పోషకాహారాన్ని అందించేదుకు ప్రభుత్వం కృషి చేస్తోందికొత్తగూడెం క్లబ్ లో మంత్రి ధనసరి సీతక్క (అనసూయ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు మిల్లెట్లు మరియు పల్లీ చిక్కీని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పోషకాహారాన్ని అందిస్తున్నారుయూనిసెఫ్ అభివృద్ధి చేసిన అవగాహన మెటీరియల్ (ఐ ఈ సి మెటీరియల్) ను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు, అనంతరం తల్లి తండ్రి లేని అనాధ పిల్లలకు 74,64,000 లక్ష చెక్కును మంత్రి సీతక్క మరియు ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహచర శాసనసభ్యులు ప్రజాప్రతినిధులతో కలసి పాల్గొన్నారు ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఈ పోషకాహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు ప్రభుత్వ పథకాల ఫలాలు పల్లెప్రాంతాల గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు సక్రమంగా అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, భద్రాచలం ఐటీడీఏ పిఓ మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటితరంగాల కార్మికులు ఈ - శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి.

**- సహాయ కార్మిక అధికారి బిఎన్ రాజు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు ,మే 29(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అసంఘటి తరంగాల్లో పనిచేస్తున్న గిగ్ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రామ్ నందు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి మణుగూరు బిఎన్ రాజు తెలిపారు.ఏ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం, పినపాక ,బూర్గంపహాడ్, పాల్వంచ మండలాల్లో పనిచేస్తున్న జొమాటో, స్విగ్గి, ఫ్లిప్కార్ట్, కొరియర్ బాయ్స్, ఫుడ్ డెలివరీ బాయ్స్, టెక్నీషియన్స్, మీ షో వర్కర్స్, ఈకాం ఎక్స్ప్రెస్, అమెజాన్ మొదలగు సంస్థల్లో పని చేయు వర్కర్స్ అందరూ ఈ శ్రమ్ ఇన్సూరెన్స్ పథకంలో సభ్యత్వ నమోదు చేసుకోవాలని అన్నారు.పైన పేర్కొన్న రంగాలలో పనిచేస్తున్నా గిగ్ కార్మికులు తమ దగ్గరలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్(సి ఎస్ సి ),మీసేవ సెంటర్లో తమ ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ ,సెల్ నెంబర్తో సభ్యత్వ నమోదు చేసుకోనే విదంగా అట్టి సంస్థల యజమానులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ పథకంలో చేరడానికి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు లోపు వారు అర్హులని సహాయ కార్మిక అధికారి తెలిపారు.

# పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం...

**-ప్రభుత్వ బడిని కాపాడుకుందాం**
**బిటిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు పిలుపు**
**-నమోదు కొరకు ప్రచార జాతా ప్రారంభం..**

చర్ల మే 29 (నిజం చెపుతాం) తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు పిలుపునిచ్చారు. గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాతాను స్థానిక అంబెడ్కర్ సెంటర్ భద్రాచలం నందు జెండా ఊపి సీనియర్ నాయకులు శ్రీ పి. లక్ష్మి నారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయనజాతాను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వానిదే.కొఠారి కమిషన్ చెప్పినట్లు దేశ జీడీపీలో ఆరు శాతం రాష్ట్ర బడ్జెట్లో 30% విద్యుత్ కేటాయించాలి కానీ దేశ బడ్జెట్లో 2.9% రాష్ట్ర బడ్జెట్లో 7.5% మాత్రమే కేటాయింపులు జరుగుతున్నది.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి జూన్ 5 వరకు ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు - మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ




వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని బి. రాజు పిలుపునిచ్చారు. చర్ల మండలంలో దేవరపల్లికుదునూరు,ఆర్ కొత్తగూడెం సత్యనారాయణపురం, తేగడ, చర్ల పట్టణం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార జాతాలో సంఘం జిల్లా అధ్యక్షులు బి.మురళీమోహన్ , ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎన్.కృష్ణ,జిల్లా కార్యదర్శులు డి.తావుర్య,ఎస్. విజయ కుమార్, వెంకటేశ్వర్లు ,చర్ల మండల అధ్యక్షులు కాక రాంబాబు, సకినం. బాలకృష్ణ, రాధ, జలంధర్ , సీనియర్ నాయకులు పి.నరసింహరావు, గోపాలరాజు హిమగిరి , రవికిషోర్, శ్రీలక్ష్మి, వర్షిణి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ సీనియర్




నాయకులు మోదుగు ఆశీర్వాదం స్వర్గస్తులయ్యారు తల్లాడ మే 29 (నిజం చెప్తాం) ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత పినపాక గ్రామానికి చెందినటువంటి మోదుగు ఆశీర్వాదం ఈరోజు తన స్వగ్రాహమునందు మధ్యాహ్నం మూడు గంటలకు చనిపోయినారు అయినా కానిస్టేబుల్ గా విధి నిర్వహణ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మండల ఎస్ ఎస్ ఎల్ అధ్యక్షులుగ తెలంగాణ పోరాటంలో ఉద్యమకారుడుగా కొన్ని సంవత్సరాల పాటు పోరాటం చేసి ఎన్నో జైలు జీవతాలు గడిపి రాస్తారోకాలు గెట్ టుగెదర తెలంగాణ వచ్చేవరకు అలుపెరగని ఉద్యమం చేసిన నాయకుడు మోదుగు ఆశీర్వాదం టిఆర్ఎస్ జిల్లా నాయకులుగా మరియు రెండో రకాల ప్రజల కొరకు పనిచేసిన వ్యక్తి మోదుగు ఆశీర్వాదం అదేవిధంగా తల్లాడలో మెయిన్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి మోదు ఆశీర్వాదం అంబేద్కర్ సొసైటీ కమిటీ ప్రెసిడెంట్గా చేసిన వ్యక్తి మోదుగ ఆశీర్వాదం ఈరోజు మోదుగు ఆశీర్వాదం పట్ల మన తల్లాడ మండలం ప్రజల పట్ల తీరని లోటు కనిపిస్తుంది అలాంటి ఆశీర్వాదం మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని ప్రజలు చాలా బాధపడుతున్నారు వారి కుటుంబం పట్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు

# బిఆర్ఎస్ నాయకుల మీడియా సమావేశం

పాలేరు మే 29 ( నిజం చెపుతాం న్యూస్)ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు లో బిఆర్ఎస్ మండల నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ, జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్త కొత్తూరు లో జెండా దిమ్మె నిర్మాణం చేశామన్నారు. ఆర్ అండ్ బీ అధికారులు ఆపాలని నిర్మాణం ఆపాలని చెప్పారన్నారు.ఖమ్మం నుంచి కోదాడ వరకు అనేక నిర్మాణాలు ఉన్నాయని కేవలం అధికారులు బిఆర్ఎస్ పార్టీ దిమ్మె తీసివేయలని ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.రోడ్డుకు ఏనిమిది అడుగులు దూరంలో ఉన్న బిఆర్ఎస్ జెండా దిమ్మెను తొలగించాలని ఎవరి ప్రోద్బలంతో చేస్తున్నారో అధికారులు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడి తోనే చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మండల కేంద్రం లో నూతనంగా నిర్మిస్తున్న ఎన్టీఆర్ విగ్రహం కూడా తీసివేయలని చూస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్లే తీసివేయలని టీడీపీ నాయకులను కాంగ్రెస్ వాళ్లు రెచ్చగొడుతున్నారని ఆయన మండిపడ్డారు.అధికారులు కాంగ్రెస్ పార్టీ తొత్తులుగా మారారని ఆయన విమర్శించారు. ఆర్ అండ్ బీ రోడ్డు పరిధి లో ఉన్నవి అన్నీ తీస్తే బిఆర్ఎస్ గద్దెలు కూడా తొలగిస్తామని ఆయన తెలిపారు. ప్రజాపాలన అని చెప్పుకుంటూ దిమ్మలను తీసివేయలని అనడం పద్ధతి కాదని ఒకటి రెండు హామీలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని ఆయన చెప్పారు. ఎల్ ఒన్ లో ఉన్న వాళ్ళకు ముందుగా ఇళ్ళు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ వాళ్లకు, వాళ్ళ కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ తరుపున దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పథకాల అవకతవకలపై ఉద్యమం చేస్తామని ఆయన తెలిపారు. అధికారిక కార్యక్రమాల్లో గ్రామ, మండల నాయకులు స్టేజ్ లు ఎక్కుతున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రోటోకాల్ లేని వ్యక్తి స్టేజ్ పై లేరన్నారు.అన్ని పార్టీలను కలిసి బిఆర్ఎస్ జెండా దిమ్మె సమస్య వివరిస్తామని



భవిష్యత్ లో అఖిలపక్షం గా ఏర్పడి ఇలాంటి సమస్యలపై పోరాడతామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే తప్పుడు ప్రచారం ఇప్పటికైనా మానుకోవాలి ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులను అటవీ శాఖ అధికారులు వేధిస్తే సహించేది లేదు



నేరడిగొండ మే 29(నిజం చెపుతాం న్యూస్) నేరడిగొండ మండల కేంద్రంలో అటవీ భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న గిరిజన, గిరిజనేతర రైతుల భూములలో అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు సంయమనం పాటించాలని సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ%ౌ%నేరడిగొండ మండలమే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోడు భూముల సమస్య ఉందని, ఉమ్మడి జిల్లాలో చాలా మంది రైతులు గత 60 ఏళ్లకు పైగా అటవీ భూములే ఆధారంగా జీవనం సాగిస్తున్నారని, ఇప్పుడు అటవీ శాఖ అధికారులు వారి భూములలో మొక్కలు నాటి రైతుల నుంచి భూమిని లాక్కొనే ప్రయత్నం చేస్తూ వారి నోట్లో మట్టి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముక రైతు , రైతే రాజు అంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు నేడు వారిపట్ల వివక్ష చూపుతున్నాయని మండిపడ్డారు, గత ప్రభుత్వం పోడు భూముల సర్వే నిర్వహించిందని ఆ సర్వే ప్రకారం అర్హులైన రైతులకు నేటి ప్రభుత్వం పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు ఈ విషయమై ప్రత్యేక చొరవ తీసుకొని అనేక సార్లు సంబంధిత మంత్రులతో, అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడడం జరిగిందన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క గారు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎన్నో ఏళ్ళ పోడు భూముల సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

ఉట్నూర్ మే 29,(నిజం చెపుతాం న్యూస్) ఉట్నూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ వద్ద గురువారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అదిలాబాద్ జిల్లా చైర్మన్ చంద్రయ్య మాట్లాడతూ, పేద విద్యార్థుల చదువుల కోసం రూపాయలు 200 కోట్లతో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మంజూరు చేయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా చైర్మన్ చంద్రయ్య, అబ్దుల్ కయం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 29 (నిజం చెపుతాం)బక్రీద్ పండుగను శాంతియుతంగా, సమగ్రంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.హొబుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన బక్రీద్ పీస్ కమిటీ సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.హఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే జూన్ నెలలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ఈద్గా ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు టెంటులు, షామియానాలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఈద్గా ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించి, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టి సరఫరా పునరుద్ధరించాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్హొ చ్చరించారు. అన్ని మతపరమైన వేడుకలను



అన్నదమ్ములమయిన భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసు శాఖ తరపున జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పోలీస్ బలగాలు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, పీస్ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేస్తాం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 29 (నిజం చెపుతాం)జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అతి త్వరలో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఇప్పటికే జిల్లాలో 32 వేల 86 మంది రైతుల నుంచి 1 లక్ష 33 వేల 626 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇది గత సంవత్సరం తో పోలిస్తే 349 మెట్రిక్ టన్నులు అదనమని అన్నారు. జిల్లాలో రైతుల నుంచి ప్రతిరోజు దాదాపుగా 7 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు తెలిపారు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం 1.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా వేసినప్పటికీ, ఇప్పటివరకు 1.68 లక్షల మెట్రిక్ టన్నులు నమోదు కావడం గర్వకారణమని తెలిపారు. ఇది 15.86 శాతం పెరుగుదలగా నమోదు అయిందన్నారు. గతంతో పోల్చితే రైతుల సంఖ్యలో కూడా భారీగా వృద్ధి జరిగిందని చెప్పారు. 2024లో 29 వేల 979మంది రైతులు ధాన్యాన్ని అమ్మగా, ఈ ఏడాది 32 వేల 86 మంది రైతులు ధాన్యం విక్రయించడంతో 7.02% వృద్ధి నమోదయిందని చెప్పారు. రైతులకు వరి ధాన్యం కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తితే ఫిర్యాదులు చేయడానికి 9182958858 నంబర్ ను ఏర్పాటు చేశామన్నారు. అకాల వర్షాల కారణంగా తడిసిన వరి



ధాన్యాన్ని మొత్తాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అదనంగా కూలీలను, ధాన్యాన్ని తరలించేందుకు లారీలను సమకూరుస్తామని అన్నారు. అధికారులంతా నిరంతరం కొనుగోలు కేంద్రాలలో ఉండి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రైతులెవరు వరి ధాన్యం కొనుగోలుపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ధాన్యం కొనుగోలుపై ఎటువంటి అవాస్తవ పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ సూచించారు.

# కేజీబీవీ లలో ధర్మసేవ ట్రస్ట్ నిర్వహిస్తున్న ధీర వెల్నెస్ కార్యక్రమం అభినందనీయం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 29 (నిజం చెప్పుతం)బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ధర్మసేవ ట్రస్ట్ జిల్లాలోని ఆరు కేజీబీవీ లలో నిర్వహించిన ధీర వెల్నెస్ కార్యక్రమాల మీద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మసేవ ట్రస్టు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఫిబ్రవరి 25 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లాలోని 6 కేజీబీవీ విద్యాసంస్థల్లో విద్యార్థుల నైపుణ్యాలు పెంచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ వెల్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యోగ, నీతి కథలు , ఆటలు, ఆర్ట్ అండ్ డ్రాయింగ్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా బాలికల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం జరిగింది అన్నారు. జూన్ 26 రోజున ఇంటర్నేషనల్ డే డ్రగ్ అబ్యూస్ డే సందర్భంగా జిల్లాలోని డిగ్రీ కళాశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలో, అన్ని ఉన్నత పాఠశాలలో ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద మొత్తంలో ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, 'డ్రగ్ ఫ్రీ నిర్మల్' గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని కళా జాతర బృందాలు గ్రామాలలో మత్తుపదార్థాల నిర్మూలనపై, మాదకద్రవ్యాల ద్వారా కలిగే అనర్థాలపై విశేష అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ధర్మసేవ ట్రస్ట్ ఈ అందించిన పరిజ్ఞానం భవిష్యత్తులో విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్ చార్జి విద్యాశాఖ అధికారి ఎం. పరమేశ్వర్, సమన్వయకర్త జి. లింబాద్రి, ధర్మసేవ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ నిశాంత్ రెడ్డి, ధర్మసేవ ధీర ప్రోగ్రాం నిర్మల్ కోఆర్డినేటర్ ఎస్. స్రవంతి, డిసిఓ గీత , ఏసిఎంఓ శివాజీ, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి,భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి.

**- ఎమ్మెల్యే కు టి.ఎస్.జే.యూ వినతి.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 29 (నిజం చెప్పుతం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా:కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి,భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యూ.జే.ఐ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధానకార్యదర్శి దొమ్మటి రవిలు గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా టి.ఎస్.జే.యూ నేతలు మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఏర్పాటు నుండి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లేక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా, విద్యార్థి,కార్మిక,కర్షకులు,వివిధ యూనియన్లు,బాధితప్రజలు మీడియా ద్వార తమ సమస్యలు తెలియజేయుటకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఏర్పడిందని,దీంతో చెట్లకింద ప్రెస్ మీట్ లు నిర్వహిస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రెస్ క్లబ్ కు స్థలం,భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ను కోరగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవిందర్,మహమ్మద్ వలి,సంయుక్త కార్యదర్శి కడపాక రవి,తాళ్ల పెల్లి సమ్మయ్య,రడపాక రమేష్,రాచర్ల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో రిటైర్డ్ బీట్ ఆఫీసర్ మృతి !



జన్నారం, మే 29, (నిజం చెపుతాం న్యూస్): అనారోగ్యంతో బాధపడుతూ రిటైర్డ్ బీట్ ఆఫీసర్ నాగభూషణం చారి మృతి చెందారు. జన్నారం మండలంలోని రాంనగర్ కాలనీకి చెందిన నాగభూషణం చారి అటవీ శాఖలో బీట్ ఆఫీసర్ గా పనిచేసారు.మూడు సంవత్సరాల క్రితం ఉద్యోగ విరమణ చేశారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.గురువారం మధ్యాహ్నం నాగభూషణం చారి మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానం



నేరడిగొండ మే 29,(నిజం చెపుతాం న్యూస్) నేరడిగొండ మండలంలోని తర్నం గ్రామస్తులు కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడేగజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ మూడవ తేదీ నాడు తర్నం గ్రామంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి ఆడే గజేందర్ ను ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ మహానీయుడు విగ్రహావిష్కరణకి తప్పకుండా వచ్చి పాల్గొంటానని తెలిపారు.కార్యక్రమంలో అడేళ్లు, సంతోష్, ప్రవీణ్, రాహుల్, నరేష్ తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే రాజీవ్ యువ వికాసం పథకం లక్ష్యం





**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 29(నిజం చెప్పుతాం)రాజీవ్ యువ వికాసం పథకం ద్వార నిరుద్యోగ యువతకు పుష్కలమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ శ్రీధర్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూన్ 2 వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామని అన్నారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగులందరూ స్వశక్తితో ఎదుగుతారని తెలిపారు. ఈ పథకం ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి ఎంతగానో లాభం చేకూరుతుందని అన్నారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. మొక్కుబడిగా పథకాన్ని అమలు చేయడమే కాకుండా, రానున్న రోజుల్లో లబ్ధిదారుల ఎదుగుదలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. దాదాపు 5 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 8 వేల కోట్ల రూపాయలను ఈ పథకానికి వెచ్చించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ పథకం ద్వారా లబ్ధి పొంది వ్యాపారాలు చేస్తున్న వారికి ఇబ్బందులు కలిగితే అధికారులు చొరవ తీసుకొని వారి ఇబ్బందులను తొలగించాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. లబ్ధిదారుల గుర్తింపుకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డిఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈవో గోవింద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డిఎం రామ్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

**- టిఎస్ యుటిఎఫ్ పిలుపు**




తలమడుగు మే 29( నిజం చెపుతాం ప్రతినిధి ) : ప్రభుత్వ పాఠశాలలో బడి ఈడు పిల్లలందరిని చేర్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసుకుందామని టీఎస్ యుటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఎన్రోల్మెంట్ ప్రచార జాతలో భాగంగా మండలంలోని దేవాపూర్, బరంపూర్, తలమడుగు, సుంకిడి తదితర గ్రామాల మీదుగా నిర్వహించిన జాతా పాల్గొన్న నాయకులు నాణ్యమైన విద్య , విద్యార్థులను సంపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దే పరిస్థితులు, అన్ని వసతులు ఉండి, ఒత్తిడి లేని చదువు కేవలం ప్రభుత్వ పాఠశాలలో ఉంటుందని వారు తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రచార జాతా కు మండల కాంగ్రెస్ నాయకులు కళ్యాణం రాజేశ్వర్, బి ఆర్ ఎస్ నాయకురాలు సునీత రెడ్డి , సహకారంతోటి మన పాఠశాలను మనము చాలా అందంగా ఎస్ఎంసి మాజీ చైర్మన్ గంగన్న లు మద్దతుగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిష్టన్న అశోక్, జిల్లా కోశాధికారి కే శ్రీనివాస్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకర్, గంగాధర్ మరియు జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# భూ సర్వేలో సర్వేయర్లది కీలకమైన పాత్ర

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 29 (నిజం చెపుతాం)భూ సర్వేల నిర్వహణలో సర్వేయర్లది ముఖ్యమైన పాత్ర అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో సర్వే కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి భూ సమస్యలను సర్వేయర్లు పరిష్కరించాలి అన్నారు. శిక్షణ కాలంలో అధికారుల నుంచి అన్ని విషయాలను సమగ్రంగా తెలుసుకొని క్షేత్రస్థాయిలో భూ సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కాగా జిల్లాలో 113 మంది లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు ఉదయం, సాయంత్రం రెండు పూటలా శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వేయర్ సుదర్శన్, లైసెన్స్ సర్వేయర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తరోడ బ్రిడ్జీ వరద ప్రమాదంలో మరణించిన లాండే దత్తు మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలి సిపిఎం, డిమాండ్**



అదిలాబాదు (నిజం చెబుతాం న్యూస్)గళవారం కురిసిన అకాల వర్షం తో తరోడ బ్రిడ్జీ పొంగడంతో ఆ వరదకు ప్రమాద వశాత్తు జైనథ్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లాండే దత్తు అనే యువకుడు గల్లంతయ్యాడు . ఈ రోజు గురువారం శవం లభ్యమైంది . మృతునికి భార్య ,ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు . అయన మరణానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ,బ్రిడ్జీ నిర్మాణం పనులు నత్తనడకన చేస్తున్న కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు .రెండు సంవత్సరాలుగా ఆ ప్రాంత ప్రజల ప్రాణాలతో ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని విమర్శించారు . లాండే దత్తు మరణంతో కుటుంభం వీధిన పడింది . వెంటనే కుటుంబాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని,కుటుంబానికి 50లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని అయన డిమాండ్ చేశారు .

# రైతులను దోపిడీ చేస్తున్న ఐకెపి 40 కిలోలకు బదులు 43 కిలోలు కొలతలు చేస్తున్న వైనం





**- పట్టించుకోని అధికారి యంత్రాంగం ఆందోళన చెందుతున్న కాల్వ రైతులు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 29(నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామ రైతులపై కన్నీరే చేసి ఐకెపి దోపిడీ చేస్తున్నారు ఆరుంగాలాలు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఐకెపి లో అమ్ముకున్న రైతుకు దోపిడీ చేస్తున్నారని కాల్వ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వివరాల్లోకెళ్తే నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామస్తులు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనుకూలంగా తడిసిన ధాన్యాన్ని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ ఆదేశాలనుసారంగా తడిసిన ధాన్యాన్ని కనుగోలు చేయాలని చెప్పినా కూడా ఇక్కడ కాల్వ గ్రామంలో మాత్రం 40 కిలోల బస్తా కి బదులు 43 కిలోలు కొలతలు చేసి రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ఐకెపి మాత్రం రైతులను మోసం చేస్తున్నట్టు తెలుస్తోంది తెలంగాణ గవర్నమెంట్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మేడం ఆదేశాలనుసారం రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినా కూడా అధికారులు చూచి చూడనట్టుగా వివరిస్తున్నారు గత వారం రోజులపాటు వర్షాలు కురవడంతో రైతుల ఎండబెట్టిన వారి ధాన్యాలు మొత్తం తడిసి ముద్దైనా ధాన్యాన్ని కూడా కనుగోలు చేయాలని అధికారులు ఆదేశించిన ఇప్పటివరకు ఎక్కడి కుప్పలు అక్కడే ఉండడంతో అకాల వర్షాలతో బాధపడుతున్న రైతులు కన్నీరు మున్నీరు చేసుకుని ఏడుస్తున్న రైతుల బాధను కూడా ఏఒక్క అధికారి కూడా పట్టించుకోవడంలేదని మంగళవారం తాసిల్దార్ కార్యాలయానికి రైతులు ఫోన్ చేయగా డిప్యూటీ తాసిల్దార్ వచ్చి ఎలాంటి అనంతరాలు జరగకుండా చూస్తానని హామీ ఇవ్వడంతో కాల్వ గ్రామ రైతులు ఆందోళన విరమించారు లేదంటే ఈ యొక్క వరి బస్తాలను తీసుకొని సిర్గాపూర్ నడిరోడ్డు పై తీసుకొచ్చి ధర్నా చేస్తామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు క్రమంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఐకెపి ఏపీవో సులోచన రెడ్డి ఎలాంటి తడిసిన ధాన్యాన్ని అయినా మేము కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు అయినా కూడా ఈరోజు. వానల్పాడు కు రైస్ మిల్క్ లారీని పంపించగా ఆ యొక్క లారీని ఎందుకు ఆపేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఐకెపి సులోచన మేడం 8 లారీలు పెట్టక రెండు లారీలు మాత్రమే వచ్చాయని రైతులు ఇప్పటికి కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రేపటి నుండి అయినా మిగతా లారీలు తెప్పించి వరి ధాన్యం కనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




### - సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్

తలమడుగు మే 29( నిజం చెపుతాం ప్రతినిధి): భీంపూర్ మండలం మార్కగూడ గ్రామంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో చట్టాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ ఆక్టివిస్టు, సహ రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ హాజరై మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా సహ చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. సహ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందవచ్చు అని, ప్రభుత్వ పథకాల, కార్యక్రమల నిధుల వివరాలు, ఖర్చుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, గిరిజన చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, ఉద్దేశం, దరఖాస్తు విధానం గురించి తెలియజేశారు. సహ చట్టంలోని సెక్షన్ల గురించి వివరిస్తూ సహ చట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 2 జె(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డ్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తుదారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులు తనిఖీ చేసే హక్కు ఉందని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ సహా చట్టం అమలుకు ప్రభుత్వ అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్, జిల్లా కమిటీ సభ్యులు పోచ్చన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తజనంతో కిక్కిరిసిన ఇందూరు పోచమ్మ దేవాలయం

జన్నారం, మే 29, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలంలోని కవ్వాల్ ఇందూరు పోచమ్మ దేవాలయంలో వందలాది భక్తుల మధ్య శివసత్తుల సిగాలు , పోతురాజుల విన్యాసాలతో గురువారం ఇందూరు పోచమ్మ దేవాలయం కిక్కిరిసిపోయింది.మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అక్కడే వనభోజనాలు చేశారు.



# వేములవాడ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు దేవరాజు కన్నుమూత..

వేములవాడ మే 29 (నిజం చెపుతాం)వేములవాడ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు దేవరాజు హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు.ఆయనను కుటుంబ సభ్యులు ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయించారు. చికిత్స పొందుతున్న సందర్భంలో పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.దేవరాజు ఆటో డ్రైవర్ల సమస్యలపై పోరాడారు సంఘం అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ఆయన మృతిపై ఆటో డ్రైవర్లు, యజమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు



# రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి

వేములవాడ మే 29 (నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణమండపములో అర్చకులు ఆశీర్వదించగా రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.వీరి వెంట వేములవాడ ఎమ్మార్వో విజయ్ ప్రకాష్ రావు,ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య,ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ ఆలయ సిబ్బంది ఉన్నారు.



# 1497 రోజులుగా అన్నార్తులకు పేదలకు అన్నదానం

### -మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,మే 29 (నిజం చెబుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1497 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని




పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

# సిఎంఆర్ చెక్కు పంపిణీ..

తంగల్లపల్లి, మే 29, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలో గ్రామానికి చెందిన కాముని రాజుకు 13.500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన అందజేసిన బిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం, వేముల శ్రీనివాస్, సాధుల భాస్కర్, కెటిఆర్ సేన గ్రామ అధ్యక్షుడు వేముల నరేష్, ఉపాధ్యక్షుడు గడ్డం కిరణ్, ప్రధాన కార్యదర్శి, వేముల కిషన్, సోషల్ మీడియా ఇంచార్జి మెరుగు తిరుపతి, వేముల వెంకటేశం, సామల ప్రశాంత్, గంగం ప్రశాంత్, మామిడాల రాజు, సధానందం, మెరుగు శేఖర్, అంబదాస్, అల్లాడి శ్రీనివాస్, కర్ణాకర్, శ్రీనివాస్ లబ్ధిదారులు కాముని రాజు తధితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది:

### - మండల కాంగ్రేస్ నాయకులు:

తంగల్లపల్లి, మే 29, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి ప్రారంభించిన అధికారులు, నాయకులుఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లకు లబ్ధిదారుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నేతలు, ఈ సంధర్భంగా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, ఏఎంసి వైస్ చైర్మన్ నిర్ల నర్సింగం గౌడ్ లు మట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రములో అసలైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరు సొంతింటిని కలిగి ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కలని, ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోందని, ఇంధులో భాగంగా నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పనులను వేగవంతం చేసి ఇందిరమ్మ ఇంటి కలను సాకారం చేసుకోవాలని మండల



కేంద్రంలో త్వరగా మొదటి ఇళ్లు పూర్తి చేసిన వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరుపున 10,000 బహుమతిగా అందిస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీఓ మీర్జా అహ్మద్ అలీ బెగ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ సమీర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్, జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, కరుణాకర్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, మహేందర్, ఇందిరమ్మ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

– ఎస్సిఆర్టి డైరెక్టర్ గాజర్ల రమేష్:

రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 29 (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్లలోని స్థానిక వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను ఎస్సీఆర్టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జీవశాస్త్ర ఉపాధ్యాయులు వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని పాఠశాలలో పిల్లల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడాలన్నారు. విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నూతన మెలకువలు నేర్చుకొని పాఠశాలలో సమర్థవంతంగా బోధనను నిర్వహించాలని, పాఠశాలల్లో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను సమర్ధ వంతంగా ఉపయోగించడం అందరూ ఉపాధ్యాయులు నేర్చుకోవాలని, వివిధ రకాల ఐసిటి టూల్స్ను నేర్చుకొని పిల్లలకు నేర్పించాలని సూచించారు వెంకంపేట పాఠశాలలో జరుగుతున్న రెండవ దశ జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంను సెంటర్ ఇన్చార్జి జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. రిసోర్స్ పర్సన్లు రాష్ట్ర స్థాయిలో



మెలకువలను జిల్లాలోని అందరూ ఉపాధ్యాయులకు నేర్పాలని కొరారు. అనంతరం రెండో దశ శిక్షణా కార్యక్రమంలో ఉత్తమ పార్టిసిపెంట్స్ గా నిలిచిన పావని, రవీందర్, శ్రీలత మనోహర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, రిసోర్స్ పర్సన్లు వంగల తిరుపతిరెడ్డి, ఎన్ భాస్కర్, దూస సంతోష్, యాద రవి, వివిధ మండలాల జీవశాస్త్ర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించిన రిలయన్స్ ట్రెండ్స్:

రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 26 (నిజం చెపుతాం)పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల లోని రిలయన్స్ ట్రెండ్స్ వారు పదవ తరగతిలో మెరిట్ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ట్రెండ్స్ లో మేనేజర్, స్టాఫ్ లు అభినందించారు. విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని పై చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. అలాగే సామాజిక సేవలో తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ట్రెండ్స్ స్టాఫ్, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. 2



# వేములవాడ మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

వేములవాడ, మే 29 (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం రోజున కాపు సంఘం భవనంలో చేశారు. అధ్యక్షులు కోయినేని బాలయ్య, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ లు నూతన బాధ్యతలు చేపట్టిన వారిని కండువాతో సత్కరించారు. నూతన కార్యవర్గం వారి వివరాలు ఇలా ఉన్నాయి. గౌరవ అధ్యక్షులుగా నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మర్రిపెల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, వరి లక్ష్మి నారాయణ, నామాల శేఖర్, ఆకుల శ్రీనివాస్, కూరగాయల శంకర్, కోశాధికారిగా రామతీర్థం వెంకటేష్, సంయుక్త కార్యదర్శి గా జయరపు శ్రీధర్, కార్యదర్శులుగా చిలుక దేవరాజు, ఇప్పపుల వినోద్, బుట్టి రమేష్, రైకనపట అంజయ్య, జాయింట్ కార్యదర్శి గా బోనాల శివ, మీడియా కన్వీనర్ గా తొగరి కరుణాకర్, ముఖ్య సలహా దారులుగా చిలుక రమేష్, వరాల దేవయ్య,




నామాల లక్ష్మిరాజాం, నామాల రాజేశం, రామతీర్థం రాజు, బింగి మహేష్, కోయినేని శ్రీనివాస్, కొల రామ్మూర్తి లను నియమించారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణ స్వీకారం చేపించారు. కుల అభివృద్ధి లక్ష్యమే ధ్యేయంగా పాటుపడాలని పిలుపునిచ్చారు.


# సిఎంఆర్ చెక్కు పంపిణీ

తంగల్లపల్లి, మే 29, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలో గ్రామానికి చెందిన కాముని రాజుకు 13.500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన అందజేసిన బిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం, వేముల శ్రీనివాస్, సాధుల భాస్కర్, కెటిఆర్ సేన గ్రామ అధ్యక్షుడు వేముల నరేష్, ఉపాధ్యక్షుడు గడ్డం కిరణ్, ప్రధాన కార్యదర్శి, వేముల కిషన్, సోషల్ మీడియా ఇంచార్జి మెరుగు తిరుపతి, వేముల వెంకటేశం, సామల ప్రశాంత్, గంగం ప్రశాంత్, మామిడాల రాజు, సధానందం, మెరుగు శేఖర్, అంబదాస్, అల్లాడి శ్రీనివాస్, కర్ణాకర్, శ్రీనివాస్ లబ్ధిదారులు కాముని రాజు తధితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ముకుందం గౌడ్



పెబ్బేరు మండలం (నిజం చెపుతాం) 29పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో,కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడు, ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ముకుందం గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఎల్ల స్వామి, ప్రధాన కార్యదర్శి రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు మైనార్టీ అధ్యక్షులు ఎండి నిరంజన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కురుమన్న, యూత్ ప్రెసిడెంట్ వెంకన్న, క్యాషియర్ శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ ఎల్ బాలరాజు ,తదితరులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## 2 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్...**



వెల్దండ (నిజం చెపుతాం )మే 29:వెల్దండ మండల కల్యాణ వాగు తండా కు చెందిన ఆర్.కోంటి అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసు పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మె ల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వం నుండి 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి శంకర్ నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు, బాధిత కుటుంబం రుణపడి ఉంటుందని అన్నారు. ఎల్ఓసి చెక్కును బాధితురాలికి నిమ్స్ ఆస్పత్రి లో శంకర్ నాయక్ అందజేశారు.

## ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు...



**- ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 29 (నిజం చెపుతాం)రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ , ట్రిపుల్ ఐటీ కళాశాల ను మహబూబ్ నగర్ జిల్లా లో ఏర్పాటు చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసం లో ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి,తూడి మేఘా రెడ్డి,వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్వేష రాజకీయాలకు 'నో' చెబుదాం!

ప్రస్తుతం మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా క్యాబినెట్ హోదాలో ఉన్న సీనియర్ బిజెపి నాయకుడు విజరు షా మీడియాలో పతాక శీర్షికలకెక్కారు. అదేదో గొప్ప పని చేసినందుకు కాదు, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న కల్నల్ సోఫియా ఖురేషీ గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు. ఆ వ్యాఖ్యలపై దేశమంతటా దుమారం రేగింది. విజరుషా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసి అతడిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ కూడా వచ్చింది. చివరికి హైకోర్టు, సుప్రీం కోర్టు కూడా స్పందించాయి. కాని బిజెపి ప్రభుత్వం మాత్రం విజరుషాను వెనకేసుకొస్తూనే వుంది. అంటే రాజ్యాంగ వ్యవస్థల్ని సైతం ధిక్కరించి తమ విద్వేష రాజకీయాలను ప్రచారం చేయడానికి తయారౌతున్నారు! రాజ్యాంగ బద్ధంగా నిర్వహించవలసిన పదవుల్ని సైతం దుర్వినియోగ పరుస్తున్నారు.

# ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం..

**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 29 (నిజం చెపుతాం)వరిధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం పై శ్రీరంగాపురం మండల బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలో వరి కోతలు మొదలై రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వం ప్రచారానికి మాత్రమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తూ రైతులకు ధాన్యం ఆరబెట్టేందుకు టార్పాలిన్ కవర్లు గన్ని బ్యాగులు రవాణాకు తగినన్ని లారీలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచడం లేదని మరియు తేమ శాతాన్ని సాకుతో కొనుగోళ్లు మందగించడంతో అకాల వర్షాలకు దాన్యం తడిసి మొలకెత్తి రైతులు గుండెలు బాదుకున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని వెంటనే ధాన్యాన్ని కాంట చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో హమాలీల చార్జీల పేరిట రైతులతో డబ్బులు వసూలు చేస్తున్న సంబంధిత అధికారులు తర్వాత ప్రభుత్వము డబ్బులు విడుదల చేస్తే రైతుల ఖాతాలలో వేయడం లేదని,కాంట సమయంలో 41కిలో 200 గ్రాముల్లో 40 కిలోలు దాన్యం 600 గ్రాములు గన్నీ బ్యాగు పోతే మిగతా 600 గ్రాములు ఎవరు తింటున్నారో తేల్చాలని, రైతుకు ట్రక్ షీట్ ఇచ్చిన తర్వాత మిల్లర్లు తాలు పేరిట లారీకి 20-25 క్వింటాళ్ల తరుగు చూపిస్తున్నారని తాలు పేరిట పొట్ట కొట్ట





వద్దని నాలుగు నెలలపాటు కుటుంబం మొత్తం కష్టపడి అమ్మకానికి తెచ్చిన రైతులను చివరికి మిల్లుకు చేరేవరకు అరిగోస పెడుతూ ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులకు సంబంధించిన రైతు మరియు కౌలు రైతులకు రైతుబంధు ఏకకాలంలో రుణమాఫీ వడ్లకు బోనస్ ఏది కూడా పూర్తిగా అమలు చేయకుండా రైతాంగాన్ని నిలువునా మోసం చేశారని జిల్లాకు సంబంధించిన కొనుగోలు సమస్యలపై ఈరోజు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగిందని నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి అపారమైన వర్షాలు పడే సూచనలు ఉన్నాయని జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కాంటా చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి కలెక్టరేట్లను ముట్టడిస్తుందని హెచ్చరించారు.ధర్నా నుండి నేరుగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రానికి వెళ్లి తనిఖీ చేయగా 20 రోజుల క్రితం తెచ్చిన ధాన్యాన్ని కూడా తేమ పేరిట కాంటా చేయట్లేదని రైతుల ద్వారా తెలుసుకొని జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ గౌ.వెంకటేశ్వర్లు తో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ఫోన్ మాట్లాడగా జిల్లా అడిషనల్ కలెక్టర్ స్వయంగా శ్రీరంగాపూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రెండు మూడు రోజులలో ధాన్యాన్ని పూర్తిగా కాంట చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు అసెంబ్లీ మాజీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి సీనియర్ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు,పాన్ గల్ వెళ్ళే రహదారుల విస్తరణకు ఆదేశాలు జారీ

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 29 (నిజం చెపుతాం) గురువారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో రోడ్డు విస్తరణ పై సంబందించిన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు చాలా జాప్యం జరుగుతుందని, ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు.రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న భవన నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయే వారికి టి.డి.ఎస్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) బాండ్ లు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో నాలుగింతలు లాభం ఉంటుందని అందువల్ల టి.డి.ఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. టి.డి. ఆర్ అనేది భూమి కోల్పోయే యజమానులకు బాండ్ రూపంలో ఇప్పుడు మార్కెట్ విలువను బట్టి ఇస్తారని ఇది మార్కెట్ పెరిగే కొద్ది విలువ పెరుగుతూ నాలుగింతలు లాభం ఉంటుందని వివరించారు.రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను సూచించారు.రోడ్డు విస్తరణ పనులు మాత్రం తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాల కార్య నిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గృహ నిర్మాణాలకు ఇసుక రీచులను గుర్తించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 29 (నిజం చెపుతాం)గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ ద్వారా జిల్లాలో కొత్తగా ఎక్కడెక్కడ ఇసుక రీచ్ లు గుర్తించారు, వాటి భౌగోళిక పరిస్థితులు ఏంటి అనేది చర్చించారు.తుంపల్లి గ్రామం, వీర రాఘవపూర్ ఇసుక రీచ్ లో 3990 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని, ఇరిగేషన్, భూగర్భ జలాలు, మైన్స్ అండ్ జియాలజి ద్వారా పరిశీలన చేసిన రిపోర్టును కలెక్టర్ ముందు ఉంచారు.వీర రాఘవపూర్ రీచ్ నుండి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక తీసుకునేందుకు కమిటీ తీర్మానం చేసింది. మదనపూర్ మండలములోని కొత్తపల్లి, దుప్పల్లి రీచులను పరిశీలించడం జరిగిందని అక్కడ నిబంధనలకు అనుగుణంగా ఇసుక లభ్యత లేదని మైన్స్ అధికారి తెలుపగా ఆన్లైన్ మ్యాప్ ద్వారా పరిశీలించిన కలెక్టర్





కమిటీ సభ్యులు మరోమారు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.పెద్దమందడి మండలం చిలకటోనీ పల్లి, కర్వేన గ్రామాల్లోనీ రీచులను సైతం పరిశీలించడం జరిగిందని, అక్కడ నిబంధన ప్రకారం ఉండాల్సిన ఇసుక లభ్యత లేదని అందువల్ల రీచ్ గా పరిగణించి ఇసుక తీసుకోలేమని కమిటీ నిర్ధారించింది.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఎ.డి.మైన్స్ గోవిందరాజులు, భూగర్భ జలాల ఎ.డి. దివ్యజ్యోతి, డి ఎల్పీఒ రఘునాథ్, ఇరిగేషన్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని వేంకటేశ్వరుని వేడుకున్నాను

**- మాజీమంత్రి ప్రత్తిపాటి**

**- అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే శక్తిని స్వామివారు చంద్రబాబుకు ప్రసాదించాలి : ప్రత్తిపాటి.**

**- దర్శనానంతరం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడితో మర్యాదపూర్వకంగా భేటీఅయిన ప్రత్తిపాటి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 29"రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రబాబునాయుడి ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని, ఆయన నాయకత్వంలోని కూటమిప్రభుత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కలియుగదైవం వేంకటేశ్వరుని వేడుకున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మహానాడు చివరిరోజైన గురువారం ఉదయం ప్రత్తిపాటి తిరుమల శ్రీవారిని దర్శించుకొని, స్వామివారి సేవల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం తిరుమల మాడవీధుల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వంలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెంది, దేశానికే గర్వకారణంగా నిలవాలని, ఆ దిశగా ఏపీ పురోగతిసాధనకు అవసరమైన శక్తియుక్తుల్ని ముఖ్యమంత్రికి ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. స్వామివారి అనుగ్రహంతోనే పార్టీ పండుగైన మహానాడు అనుకున్నదానికంటే ఎక్కువగా విజయవంతం అయిందని ప్రత్తిపాటి చెప్పారు. మహానాడులో తీర్మానాలన్నీ దిగ్విజయంగా అమలై లోకేశ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విధంగా ఎదగాలని స్వామిని ప్రార్థించినట్టు ఆయన చెప్పారు. అలానే రైతులకు ఈ సంవత్సరం మంచిజరిగేలా చూడాలని, వారి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరిసేలా చూడాలని ఆ ఏడుకొండలవాడిని వేడుకున్నట్టు మాజీమంత్రి తెలియచేశారు. మీడియాతో మాట్లాడిన అనంతరం ప్రత్తిపాటి టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడితో ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. టీటీడీలో చేపట్టిన సంస్కరణలు, భక్తులకు అందిస్తున్న సేవలు బాగున్నాయన్న ప్రత్తిపాటి బీ.ఆర్.నాయుడిని ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అధికారులు సమన్వయంతో పనిచేసి తిరుమల ప్రతిష్ఠను మరింత పెంచాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రత్తిపాటి జన్మదినమని తెలుసుకొన్న బీ.ఆర్.నాయుడు మాజీమంత్రిని ప్రత్యేకంగా సన్మానించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.. తిరుమల స్వామివారి దర్శనానికి వెళ్లిన ప్రత్తిపాటి వెంట కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, సాంబశివరావు తదితరులున్నారు.











# నగర పాలక సంస్థ సిబ్బందికి యోగా శిక్షణా తరగతులు



మచిలీపట్నం,మే 29,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. మచిలీపట్నం నగరపాలక సంస్థ ఉద్యోగులకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు.కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి,అధికారులకు యోగా తరగతులు ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారని,వీరికి మానసికమైన వొత్తిడి ఎక్కువగా వుంటుందని అన్నారు.దిని కారణంగా ఉద్యోగులు శారీరక సమస్యలతో బాధపడే అవకాశాలు వున్నాయని చెప్పారు.యోగా అనేది మన దేశ సంస్కృతిలోనే వుందనీ,వేదకాలం నుంచి వస్తున్నదే అని గుర్తుచేశారు.ప్రతిరోజు ఒక్క అరగంట సేపు అయినా యోగసాధన తప్పకుండా చేయాలని సూచించారు.యోగా గురువు ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ ధ్యానం అనేది మనిషిలోని అంతర్గతంగా ఉన్న శక్తిని బలోపేతం చేస్తుందని అన్నారు.అలాగే యోగా కూడా అటువంటిదే అనీ,మానసికంగా,శారీరకంగా మనిషిని దృఢంగా వుంచుతుందని తెలిపారు.అయితే నేడు ఉద్యోగులు యాంత్రిక జీవనంలో మునిగిపోయి యోగాను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా దీని పట్ల శ్రద్ధ చూపాలని కోరారు.ఈ సందర్భంగా ఉద్యోగులతో వివిధ రకాలైన యోగాసనాలను యోగా గురువు ముదిగొండ శాస్త్రి వేయించారు.



# సినీ, రాజకీయ రంగాలలో ధ్రువతారగా వెలిగి తెలుగు వారి కీర్తిని దిగంతాలకు విస్తరించిన మహనీయుడు అన్న ఎన్టీఆర్

**- కాకినాడ సిటీలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 29:-సినీ, రాజకీయ రంగాలలో ధ్రువతారగా వెలిగి తెలుగు వారి కీర్తిని దిగంతాలకు విస్తరించిన మహనీయుడు విశ్వవిఖ్యాత నట సర్వభూముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబా, అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, మాజీ కార్పొరేటర్ పలివల రవి ఆనంతకుమార్ పేర్కొన్నారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 102 వ జయంతిని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయము, జిల్లా పరిషత్ సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జి జి హెచ్ నందు పెద్ద ఎత్తున పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంతచెరువు సెంటర్, దుమ్ములపేట, పరలోవపేట, సంజయ్ నగర్, కొత్తపేట కామేశ్వరి నగర్, పేర్రాజుపేట, ప్రెజర్ పేట, జై రామారావు పేట, భవనారాయణ సెంటర్ ల నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు స్థానిక నాయకులు కార్యకర్తలు





పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటన సార్వభౌమునిగా అటు చలనచిత్ర సీమకు, తెలుగు నాటి రాజకీయ చైతన్యాన్ని తగిలించిన నాయకునిగా ఇటు రాజకీయ రంగానికి వన్నెతెచ్చిన తెలుగు వెలుగు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని, ప్రతి పేద కుటుంబానికి ఉండడానికి నీడ కట్టుకోవడానికి గుడ్డ, తినడానికి తిండి అందించాలని హాస్యంతో ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రతి పేద వర్గానికి పంచము పథకాలు అందించిన మహనీయుడు శ్రీ నందమూరి తారక రామారావు గారిని, ఆయన ఆశయాలతో ఆయన అడుగుజాడల్లో నేడు చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద వర్గాలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చింతా పేర్రాజు, గుజ్జు లక్ష్మణరావు, బొబ్బిలి గోవిందు, ఎంఎ సయిద్, ఆరదాడి శివ, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, పాలిక నాని, పసుపులేటి వెంకటేశ్వరరావు, మోసా పేతురు, కోపనాతి నాగ కుమారి, కొల్లు కుమారి, వడిశెల దాలమ్మా, వీరంరెడ్డి వెంకటలక్ష్మి శ్రీనివాస్, బత్తుల భవాని, గోపిశెట్టి బూరయ్య, పోలిపల్లి జగన్, బుంగ నాగరాజు, పిర్ల రాంబాబు, సంఘాని నాగూర్, మేడిశెట్టి చిన్ని, మల్లాడి లోవరాజు, కొలా ఎల్లారావు, షేక్ కసుమూరు, మాదే ఆంద్రియా, బొడ్డు సద్గురు, షేక్ అన్వర్, మద్దూరి బాలకృష్ణ, విస్సంశెట్టి బాబ్జి, పాలేపు రాజు, తదితరులు పాల్గొన్నారు.


# ఆచార్య నాగార్జునడి విగ్రహాన్ని ఆవిష్కరించిన బాపట్ల జిల్లా కలెక్టర్

బాపట్ల( నిజం చెపుతాం) బౌద్ధ ధర్మం, సంస్కృతి ఆచార్య నాగార్జునుడుతో పునర్జీవం పోసుకుంటూ విరాజిల్లడం అభిలషణీయమని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. ఆచార్య నాగార్జునుడి జన్మస్థలమైన బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల సంస్థ ఏర్పాటు చేసిన ఆచార్య నాగార్జునుడి విగ్రహాన్ని కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు.ఆచార్య నాగార్జునుడి శూన్య వాదంతో భారత్ ఐన్ స్టైన్ గా చరిత్రలో నిలిచిపోయారని కలెక్టర్ తెలిపారు. భారత దేశంలో రెండవ బుద్ధుడుగా ప్రాచుర్యం పొందారని, సృహలేఖ, రత్నావళి వంటి కావ్యాలను రాసిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ప్రపంచ తత్వవేత్తగా ఎదిగి సమాజానికి మార్గ నిర్దేశించేశారని వివరించారు. నాగార్జునుడు రెండు వేల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలోనే జన్మించారని చరిత్రను గుర్తు చేశారు. బుద్ధుడు, నాగార్జునుడు నడిచిన భూమిలో పర్యటించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. నాగార్జునుడి కావ్యాలను శాతవాహన చక్రవర్తి ప్రాచుర్యంలోకి తెచ్చారన్నారు. ఆనాటి సంస్కృతిని, సంప్రదాయాలను ప్రజలు విస్మరించరాదన్నారు. నాగార్జునుడి పేరుతోనే నాగార్జునసాగర్ డ్యాం ని కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. ఆనాటి తవ్వకాలలో నాగార్జునుడి వస్తువులు వెలుగులోకి రావడంతో మ్యూజియం ఏర్పాటైందన్నారు. ఆయన పేరుతోనే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఆయన గొప్ప చరిత్రకారుడు అని కొనియాడారు. బుద్ధుడి బోధనలను క్షేత్రస్థాయిలోకి తీసుకొని వెళ్ళిన గొప్ప మేధావిగా ఆయన అభివర్ణించారు. బుద్ధుడి బోధనలు సదా ఆచరణీయమన్నారు. ఆయన జన్మించిన గ్రామాల్లోని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గ్రామస్తులకు గొప్ప భాగ్యమన్నారు. ఆయనను స్మరించుకోవడం శుభ పరిణామం అని ఆయన అన్నార.ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డీవో లవన్న, డిపిఓ ప్రభాకర్ రావు, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, తహసిల్దార్ సుందరమ్మ, ఎంఈఓ విజయశ్రీ, కార్యదర్శి డాక్టర్




పిసి సాయిబాబు, సభ్యులు జీవి గురజాల శ్రీనివాసరావు, కె.నరసింహారావు, కరణం రవీంద్ర, లక్కాకుల వెంకటరావు, కేశవులు, సూరిబాబుతోపాటు గ్రామ సర్పంచ్ నాదెండ్ల భాను ప్రసాద్, ఉపసర్పంచ్ ఇక్కుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వీఆర్వో సంతకాలతో తూరంగి లో ఎన్ఓసీలు..




**- ఇలాంటి వాటికి మద్దతు ఇస్తున్న గ్రామ కార్యదర్శి ఎవరు ?**
**- తూరంగి లో అక్రమాలు జరుగుతున్న పట్టించుకోని రూరల్ ఎమ్మెల్యే..**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మే 29 :-12వ తేదీని తూరంగిలో నకిలీ ఇంటి పనుల విషయమై జిల్లా కలెక్టర్ కి మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా దీనిపై కాకినాడ రూరల్ డిప్యూటీ ఎండిఓ శ్రీరామ్ 27వ తేదీన తూరంగి గ్రామపంచాయతీలో ఎంక్వైరీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీలో 2021 సంవత్సరం నుండి కూడా గతంలో తూరంగి గ్రామపంచాయతీలో పనిచేసిన కార్యదర్శుల సంతకాలతో ఇంటి పన్ను బిల్లులు రావడం కోసమెరుపు. మరి దీనిపై ఎంక్వయిరీ చేసిన అధికారి ఏ చర్యలు తీసుకుంటారు ఎదురు చూడాలి మరియు గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబరు ఒకచోట డోర్ నెంబరు ఒకచోట బిల్డింగు మరియొక చోట ఉండటం గమనార్హం గ్రామపంచాయతీలో నకిలీ వీఆర్వోల సంతకాలతో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఒకవేళ హౌసింగ్ లోన్ కూడా అప్లై చేస్తున్నారా అనే విషయం పై కూడా ఎంక్వయిరీ చేస్తే అసలు తూరంగి గ్రామ లో ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడా లేని విధంగా నకిలీలు ఇక్కడే జరుగుతున్నాయంటే దీనికి ఏ అధికారులు అండదండలు ఉన్నాయి? ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పూర్తిగా ఎంక్వయిరీ చేస్తే అసలు దోషులు బయటికి వస్తారు. అసలు ఎంక్వయిరీ చేస్తారా లేదా గొప్పలు చెప్పుకునే పంచాయతీరాజ్ శాఖలో ఇంత అవినీతి కి పాల్పడుతుంటే జిల్లా పంచాయతీ అధికారి ఎందుకు స్పందిస్తా లేదు?




# జన హృదయాల విజేతకు వాడ వాడల జన్మదిన వేడుకలు

**- ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ప్రత్తిపాటి జన్మదిన వేడుకలు**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మే: 29చిలకలూరిపేట : నియోజవర్గ అభివృద్ధి ప్రదాత అజాత శత్రువు అందరివాడు అభివృద్ధికి చిరునామా జన హృదయాల విజేత మాజీ మంత్రిస్థానికశాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవన్నీ పురస్కరించుకొని వాడా వాడల జన్మదిన వేడుకలనుఘనంగాజరిగాయి,పట్టణంలోని భాస్కర్ ఫ్యాన్సీ వద్ద ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో 100 కేజీల లడ్డు జున్ను కేకును కట్ చేసి పార్టీ నాయకులకు అభిమానులకు పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బిస్కెట్లు ,పండ్లు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు ఆర్య వైశ్య ప్రముఖులు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పం, దాన్ని నెరవేర్చే చిత్తశుద్ధి ఉంటే ఏ నాయకుడైనా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాడన్నదిఎంత సత్యమో మన నాయకుడు ప్రత్తిపాటి 25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రచూసిన వారికి అవగతం అవుతుందని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల సాధనకోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక వ్యక్తి మన మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుగారేననికొనియాడారు.నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి పేద ప్రజలకు ఏదో చేయాలనే తపన తాపత్రయం కాంక్షించే మన అందరివాడు మన ప్రత్తిపాటి కి సర్వమత దేవుళ్ళ ఆశీస్సులు ప్రజల దివెనలతో నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని ముక్తకంఠంతో ప్రతిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్.. ఎడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబా. టిడిపి నాయకులు దగ్గు ముల్లి సాంబశివరావు. కక్కెర నాగేశ్వరావు. షేక్ అజహారుద్దీన్. అబ్దుల్ మజీద్. ఆరే మల్లి. రాము. జి సి యూత్ కరీముల్లా. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు షేక్ జాకిర్. మజహరుద్దీన్ . మహమ్మద్ రఫీ. కేబీ రోడ్డు మస్తాన్ వలి. సయ్యద్ రఫీ. ఎలగాల ఏసుబాబు. తన్నీరు పుల్లారావు. మునిసిపల్ కౌన్సిలర్లు. బేరింగ్ మౌలాలి. సాయి తిరుమల. కూనాల ప్రమీల. కొత్త కుమారి. రాయని





హరిత.కంచర్ల కరుణ జంగా సుజాత. ఆర్యవైశ్య సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చుకున్న రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ...

**- హర్షం వ్యక్తం చేసిన రమణయ్యపేట**
**- శుభానికేతన్ స్కూల్ వెనుక ఉన్న జన చైతన్య కాలనీవాసులు...**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మే 29:- ఎన్నికల ప్రచారం లో స్థానికుల వినతికి ఆనాడు ఇచ్చిన హామీ మేరకు, శుభ నికేతన్ వెనుక గల కోలని లో రోడ్లు, డ్రైనేజీ లు,విద్యుత్ సమస్యలు పరిష్కరించారు.. ఈ సందర్భంగా నేడు గోడారిగుంట లో గల కార్యాలయమునకు కాలనీ వాసులు వచ్చి ఎం ఎల్ ఏ పంతం నానాజీ దంపతులకు దుస్సాలువ కప్పి, పుష్ప గుచ్ఛమ్ అందించి ధన్యవాదములు తెలిపారు...అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం సిమెంట్ రోడ్లు డ్రైనేజీ ఎలక్ట్రికల్ పనులన్నీ పూర్తి చేసి మాకు ఎంతో సహాయపడ్డారు మా కాలనీ వాసులు తరపున వారికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు...

# ఎన్నికల వాగ్దానాల్లో ఇళ్ల స్థలాలు హామీలను తక్షణమే అమలు చేయాలి

**- -జూన్ 2న ఇళ్ల స్థలాలపై సిపిఐ నిరసన.**

కాకినాడ, మే 29 (నిజం ప్రతినిధి): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఎస్. అచ్చుతాపురంలో స్థానిక అంబేద్కర్ స్టాట్యూ వద్ద సిపిఐ నగర కార్యదర్శి టి. అన్నవరం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలపై జూన్ 2న జరిగే సిపిఐ నిరసన పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ పోస్టల్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో పేద ప్రజలకు ఇళ్ల స్థలాల మంజూరు చేస్తామని, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమిని మంజూరు చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఇచ్చిందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అవుతున్న ఇక్కడికి ఆహామీలను నెరవేర్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు సొంత ఇల్లు లేక, ఇంటి అద్దెలు కట్టుకోలేక తీవ్రత ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన పట్టాలకు స్థలం చూపించాలని, 5 లక్షల రూపాయలు లోన్లు మంజూరు చేయాలని, అర్హులైన నిరుపేదలందరికీ కొత్త పట్టాలు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు మంజూరు పై ప్రజా ప్రతినిధులు స్పందించాలని, ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధాప్య వితంతు పెన్షన్లను ఏ ఒక్కటి తొలగించకుండా పూర్తి స్థాయిలో అందరికీ అమలు చేయాలని, జూన్ 2వ తేదీన ఇళ్ల స్థలాలపై సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన చేపడుతామని ప్రసాదమన్నారు.



ఈ కార్యక్రమంలో రాజేష్, అచ్చారావు, ప్రసాద్, వీరబాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 29చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మాజీ మార్కెట్ చైర్మన్ సదా శివరావు, మున్సిపల్ చైర్మన్ రఫాని కట్ చేసి నాయకులకు అందించారు. పేద ప్రజల మధ్య జరిగిన ఈ పుట్టినరోజు వేడుకల్లో, వారు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి సామూహికంగా శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన వేడుకల , పట్టణ వైద్యులు మరియు టీడీపీ నాయకులు సంయుక్తంగా మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి వృద్ధులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టీడీపీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేశారు

# పదవీకాంక్ష కంటే ప్రజల బాగోగులే ప్రత్తిపాటికి ముఖ్యం : టీ.ఎన్.ఎస్.ఎఫ్, నేత గట్టినేని సాయి

**- తిరుపతిలో ప్రత్తిపాటి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించిన టీడీపీ, టీ.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 29ప్రజల బాగోగులే ప్రత్తిపాటికి ముఖ్యమని, నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలి.. ఏం చేస్తే తనప్రాంత ప్రజలు సంతోషంగా ఉంటారన్న ఆలోచనలుతప్ప ప్రత్తిపాటికి ఎలాంటి పదవీ కాంక్ష ఉండదని నియోజకవర్గ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు గట్టినేని విజయ్ సాయి తెలిపారు. గురువారం నియోజకవర్గ టీ.ఎన్.ఎస్.ఎఫ్ విభాగంలో తిరుపతిలో ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి ప్రత్తిపాటి వేంకటేశ్వరుని దర్శనానికి వెళ్లారని తెలుసుకున్న టీ.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు నేరుగా తిరుపతి వెళ్లి అక్కడే ఆయన సమక్షంలోనే ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను ప్రత్తిపాటితో కట్ చేయించిన టీ.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు ఆయనకు తినిపించి తమ ఆనందాన్ని ఆయనతో పంచుకున్నారు. అనంతరం ప్రత్తిపాటిని పూలమాలలతో సన్మానించిన టీ.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు ఆయన ఆశీర్వాదం తీసుకొని అక్కడినుంచి వెనుదిరిగారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేశ్ నాయుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నేతలు గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేశ్, తూబాటి శ్రీహరి, పిల్లి కోటి , పసుమారు జానీ, కోటపాటి అనిల్, జవ్వాజి హర్ష , పొన్నం శివ, బేరింగ్ నాగూర్, గంగన్నపాలెం చందు, షేక్ జానీ, చందు, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.



# గార్ల మండల అభివృద్ధి మరియు మౌళిక సమస్యల పరిష్కారం కొరకు తోడ్పడండి దజ్గువ, పిలుపు



గార్ల మే 30, నిజం న్యూస్‌బీ–ధరిత్రి అలా జన జాతీయ గ్రామ డి ఏ జే జి యు ఏ ఆధ్వర్యంలో మే 27న భారతదేశ వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర అధికారులతో కేంద్ర ప్రభుత్వం ట్రైబల్ ఏరియా లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో, ఆన్లైన్ సమావేశం కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది.ఈ సమావేశంలో జిల్లా నుండి బీఎస్ఎస్ సేవా సంస్థ తరఫున వ్యవస్థాపకులు జోగ్ రామ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏజెన్సీ ఏరియా షెడ్యూల్ ఏరియా గ్రామాలను అభివృద్ధి పరచాలని సమస్యలు పరిష్కరించాలని బిఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తో కమిటీ ఏర్పడడం జరిగినదని, మే 30 న విలేకరుల సమావేశంలో పలు విషయాలు తెలిపారు. పక్కా ఇల్లు విద్యా ఆరోగ్యం, గ్రామంలోని ఏ సమస్యలనైనా గ్రామ కమిటీల ద్వారా మండల కమిటీల ద్వారా జిల్లా కలెక్టర్ దజ్గువా కమిటీ తరఫున కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందని, ఈ కార్యక్రమం జూన్ 15నుండి 39,వరకు ఉంటుందని జోగ్ రామ్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివిధ వర్గాలకు, ప్రజా ప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థలకు సామాజిక సేవ నాయకులకు కమిటీలకు విజ్ఞప్తి చేశారు.

# పేట అభివృద్ధికి శాశ్వత చిరునామ ప్రత్తిపాటి

**- మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలి, ప్రజా సేవలో సుదీర్ఘ కాలం ఉండాలి**

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన.**

**- జనసేన పార్టీ సెంట్రేల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 29చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధికి శాశ్వత చిరునామగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నిలిచారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు గురువారం ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "దేవుడు మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, దీరాయుషు ఇవ్వాలని. మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, ప్రజా సేవలో సుదీర్ఘ కాలం ఉండాలని" ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. సంవత్సర కాలంలోనే పట్టాలెక్కిన అభివృద్ధి... ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పం, దాన్ని నెరవేర్చే చిత్తశుద్ధి ఉంటే ఏ నాయకుడైనా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాడన్నది చరిత్ర చెబుతున్న నిజమని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల సాధనకోసం పాటుపడుతున్న వ్యక్తి మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుని బాలాజి చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై మరి కొన్ని రోజుల్లో ఏడాది పూర్తి అవుతున్న తరుణంలో అతి ఈ స్వల్ప సమయంలోనే చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రత్తిపాటి పుల్లారావు తనదైన ముద్ర వేసుకున్నారని వెల్లడించారు. గతంలో తన హయాంలో కొనసాగి మధ్యలో వైసీపీ హయాంలో నిలిచిన అభివృద్ధిని పట్టాలు ఎక్కించటానికి సిద్ధమయ్యారన్నారు. ఎన్నుకున్న ప్రజలకు మంచి చేయలన్న చిత్తశుద్ధి ఉన్నపుడు, లక్ష్యశుద్ధి ఉన్నపుడు, సంకల్పశుద్ధి ఉన్నపుడు అభివృద్ధి పరుగులు పెడుతుందో అన్న విషయానికి ప్రత్తిపాటి నిదర్శనంగా నిలుస్తరన్నారు. అధికారంలోకి ప్రత్తిపాటి వచ్చి సంవత్సర కాలంలోనే ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారం చూపారని వివరించారు. గత ఐదేళ్ల పాటు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం.. గత ఐదేళ్ల పాలన కాలంలో ఏ ఒక్క చిన్న సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. సమస్య ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు సతమతమయ్యారని గుర్తు చేశారు. వీధి దీపాలు, కాల్వల్లో పూడిక, ఆక్రమణలు, తాగునీటి సమస్య ఇలా ప్రజల సమస్యలను పెడచెవిన పెట్టారని. తమ ఖర్మ ఇంతే అని ప్రజలు అష్టకష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారంలో ఉన్న కొంతమంది మాత్రం ప్రజా సమస్యలు గాలికి వదిలి దీపం ఉండగానే చక్కబెట్టుకోవాలన్న కాంక్షతో ధనార్జనకు పాల్పడ్డారని, పొలాలు ఆక్రమించారని, రైతుల పేరుతో డబ్బులు కొల్లగొట్టారని, మట్టిని అమ్ముకున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ పేరుతో నిబంధనలను కాలరాసి పంట పొలాలను, పంట కాల్వలను ద్వంసం చేసి, పేదల భూములను కొల్లగొట్టి, గ్రానెట్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. చివరాఖరుకు చిలకలూరిపేట నియోజకవర్గాన్ని, ప్రజలను గాలికి వదలి గుంటూరుకు మకాం మారిస్తే, ఓటేసిన ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసి తగిన బుద్ధి చెప్పారని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో చిలకలూరిపేట నియోజకవర్గం రాష్ట్రంలో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.



# తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) %-% 11వ ఆవిర్భావ దినోత్సవ పతాక ఆవిష్కరణ

గూడూరు ప్రతినిధి మే 29 నిజం చెబుతాం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎంతో గౌరవంగా, స్ఫూర్తిదాయకంగా స్థానిక ఎంఆర్సీ(ఎంఆర్ సి) ప్రాంగణంలో అధ్యక్షులు ఈక ఆదినారాయణ పతాక ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఎంఈఓ రవికుమార్ గారు అదేవిధంగా పూర్వ గౌరవ అధ్యక్షులు మహబూబ్ అలీ గారు హాజరై మాట్లాడుతూబాధ్యతలకై నిలబడు %-% హక్కులకై కలబడు" అనే నినాదంతో, ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్, సమాజ ప్రగతిని దృష్టిలో ఉంచుకుని మన సంఘం పోరాటాన్ని కొనసాగిస్తుంది.జీనా హై తో మర్నానికో %-% కదం కదం ఫర్ లడ్నానికో" అనే నినాదంతో, న్యాయంగా, ధైర్యంగా, సంఘటితంగా విద్యారంగ ఉద్యమాలను ముందుకు నడిపిస్తున్నాం. ప్రతి అడుగు %-% ఒక ధైర్యపు చిహ్నం!, ప్రతి సంకల్పం %-% ఒక మార్పు తీరుకు నాంది!.గత 11 సంవత్సరాల మన ఉద్యమ ప్రస్థానం లో ఎన్నో సవాళ్లు ఎదురైనా, మన సంఘం సిద్ధాంతాల పట్ల స్థిరంగా నిలబడి, విద్యా రంగాన్ని పేద విద్యార్థుల కు చేరువ చేయుటకు నడిపే ఉద్యమంలో మన ఫెడరేషన్ ముందున్నది. ఇది కేవలం ఒక ఆవిర్భావ దినోత్సవం కాదు!ఇది ఒక ఉద్యమ చైతన్యం ఈ సందర్భంలో, ప్రతి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుడు ు సామాజిక న్యాయానికి ప్రతీకగా బాధ్యతలకి రూపకల్పనగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల ప్రధాన కార్యదర్శి గండి ఉదయ్ కిరణ్, పూర్వాధ్యక్షులు సోమ రవి గారు పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు,









మహబూబాబాద్ మే 28 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్ )అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మేయర్ గుండు సుధారాణి,వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ అంజి రెడ్డి,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, తదితరులతో కలిసి ధాన్యం కొనుగోళ్లు, సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళికా, ఇద్దరమ్మ ఇండ్లు, భూ భారతి, వరంగల్ ఎయిర్ పోర్టు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమీక్ష సమావేశంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి,డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి "జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్" పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1,67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు గత ఏడాది 33, మెట్రిక్ టన్నులు మాత్రమే ఉందని, ఈ ఏడాది నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి వచ్చిందని, అందుకు అనుగుణంగా జిల్లాలో (239) ధ్యానం కొనుగోళ్లు కేంద్రాల ద్వారా సేకరించినట్లు, ఇంకా కేవలం 3,600 మెట్రిక్ టన్నులు మాత్రమే బ్యాలన్స్ కలదని, రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని, జిల్లాలో సీడ్స్ డీలర్స్ తో ఇప్పటికే సమావేశాలు నిర్వహించామని, కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారికి చెప్పడం జరిగిందన్నారు,యూరియా, డిఏపి తదితర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగంగా పూర్తి చేస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రొసీడింగ్స్ కాపీలు మంజూరు చేస్తామని , భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-ద్వారా జిల్లాలో దంతాలపల్లి మండలం లో (627) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అందులో (225) సాదా బైనామాలు ఉన్నాయని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి తెలిపారు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లి మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే పిడి యాక్ట్ కేసు నమోదు చేస్తామని, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీ చేస్తామన్నారు,

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**- తొర్రూరు తహశీల్దార్ శ్రీనివాస్**

తొర్రూరు మే 29(నిజం చెప్పుతాం) ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని తొర్రూరు తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రగతి సేవా సమితి మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదారాబాద్ వారి సహకారంతో స్తానిక లయన్స్ క్లబ్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్తానిక తహశీల్దార్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా మరియు అతిథులుగా లయన్స్ క్లబ్ బాద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి, క్లబ్ చైర్మన్ సి హెచ్ నవీన్ , ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి కోసం శంకర్ కంటి,హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో ఎంతోమంది పేద నిరుపేదలకు, కంటి సమస్యలు ఉన్న,ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయించడం ఆనందకరమణి, కొనియాడారు, డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ :గతంలో కూడా ఎంత మంది పేదలకు కంటి ఆపరేషన్లు ఇతర,జనరల్ హెల్త్ క్యాంపులు పెట్టామని పేదవారి కోసం ముందు వరుసలో లైన్స్ క్లబ్ ఎప్పుడు ఉంటదని అన్నారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు, గద్దల, జాను గారు మాట్లాడుతూ.:ఇప్పటివరకు 8 మండలాలలో శంకర కంటి ఆస్పత్రి వారి సహకారంతో పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్ లు సుమారు 1000 మందికి పైగా చేయించామని ఇంకా ఎన్నో పేదల కోసం కార్యక్రమాలు చేపడతామని, గత 30 సంవత్సరాలుగా వికలాంగుల కోసం, రైతుల కోసం, మహిళా సంఘాలతో కలిసి పని చేసామని కొనియాడారు, లైన్స్ క్లబ్ చైర్మన్ సిహె,చ్ నవీన్ గారు, పేద నిరుపేదల కోసం లైన్స్ క్లబ్ ప్రతి పేదవాడికి సహాయ సహకారాలు చేస్తూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేస్తామని అన్నారు. ఈరోజు క్యాంపులో 97 మంది పరీక్షలు చేయించుకో గా,38 మంది శంకర కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు కార్యక్రమంలో వెంకట్ రెడ్డి గారు , లైన్స్ క్లబ్, జనరల సెక్రెటరీ,తమ్మినేని రమేష్, ట్రెజరర్, బోనగిరి శంకర్, లైన్స్ క్లబ్ మెడికల్ హెల్త్ ఇన్చార్జి ,ఎం,కోటయ్య గారు, ప్రగతి సేవా సమితి ,తొర్రూరు మండల కోఆర్డినేటర్ మరియు క్యాంపు నిర్వహణ అధికారి చెడపాక వెంకన్న, కొడకండ్ల మండల,కోఆర్డినేటర్ వేల్పుగొండ,ఉపేందర్, ప్రగతి సేవా సమితి ,విలేజ్ కోఆర్డినేటర్లు అంజయ్య, సువర్ణ,సంతోష, శ్రీలత, వాలంటీర్స్,మురళి,అశోక్, శంకర కంటి హాస్పిటల్, వారి బృందం తదితరులు పాల్గొన్నారు.



# మానుకోట పట్టణ సుందరీకరణకు కోటి రూపాయలు వెచ్చించడం అవసరమా?..

**- మూడు చోట్ల కొత్త ఫౌంటెన్స్, రెండు పాత వాటిని పునరుద్ధరించడం.**
**- కొత్త వాటికి ఒక్కొక్క ఫౌంటెన్స్ కు 20 లక్షల చొప్పున, పాత వాటి పునరుద్ధరణకు 15 లక్షల చొప్పున మంజూరు జరిగింది.**
**- మొత్తం సుమారు కోటి రూపాయలు ఈ ఫౌంటెన్స్ కు వెచ్చించడం జరుగుతుంది.**
**- అయితే ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడే ఈ జిల్లాలో ప్రస్తుతం ఈ ఫౌంటెన్స్ అవసరమా?. అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.**
**- ఈ కోటి రూపాయలు వెచ్చించితే కొన్ని వార్డులలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు వేసే అవకాశం ఉన్న అవసరం లేని ఫౌంటెంట్స్ పెట్టడం అవసరమా?.**
**- ఉన్న ఫౌండేషన్ సక్రమంగా వినియోగించడంలో విఫలమవుతున్న మున్సిపాలిటీ కొత్త వాటిపై కోటి రూపాయలు ఖర్చు చేయడం అవసరమా? అని ప్రజల విమర్శ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, పెనుగొండ రామారావు,మే 29, (నిజం చెప్తాం న్యూస్)ఇటీవల మహబూబాబాద్ పట్టణంలో మునిసిపాలిటీ వారు కోటి రూపాయల నిధులతో కొత్తవి మూడు ఫౌంటెన్స్, పాతవి రెండు పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుంది. వీటిని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం జరిగింది. పట్టణంలో మూడు కోట్ల రోడ్డులో ఒక ఫౌంటెన్, కోర్టు పక్కన ఉన్న రోడ్డులో ముత్యాలమ్మ గుడి పక్కన రెండవది. మూడవ ఫౌంటెన్ కురవి గేటు వద్ద, మిగతా రెండు వ్యవసాయ మార్కెట్ దగ్గర ఉన్న పాత ఫౌంటెన్, నర్సంపేట రూట్ లో మూడు బాటల వద్ద ఉన్న పాత ఫౌంటెన్, కొత్త మూడు ఫౌంటెంట్స్ కు, ఒక్కొక్క ఫౌంటెన్ కు 20 లక్షల చొప్పున, పాత రెండు ఫౌంటెంట్స్ కు పునరుద్ధరణ కోసం 15 లక్షల చొప్పున మొత్తం సుమారు కోటి రూపాయల తో ఈ ఫౌంటెన్సును చేపట్టడం జరుగుతుంది. ఇది ఇలా ఉంటే కొత్త బజార్ లోనీ ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద వేసే ఫౌంటెన్ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్నదని, పట్టణ బిజెపి ధర్నా చేస్తూ, చిట్టి మల్ల శ్రీను, బిజెపి జిల్లా కార్యదర్శి, తీవ్రంగా విమర్శించారు. ఈ ఏరియాలో ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ సంబరాలు ఘనంగా జరుపుకుంటారు.ఈ సందర్భంలో పూర్తిస్థాయిలో ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఇలాంటి చోట ఫౌంటెన్ పెడితే ఒకవైపు ముత్యాలమ్మ పండుగ జరిగే రోజులలో, వాహనదారులకే కానీ, పాదాచారులకే కానీ, తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వారు



విమర్శిస్తున్నారు. ఎక్కడైనా మౌంటెన్స్ పెట్టాలి అనుకున్నప్పుడు మూడు బాటలకు మధ్యలో పెట్టాలి. అలాంటిది ఏమీ లేకుండా ముత్యాలమ్మ గుడి సెంటర్లో గుడి పక్కన ఫౌంటెన్ పెట్టటం ఎంత మటుకు సబబు అని పట్టణ బిజెపి ప్రశ్నిస్తోంది.పట్టణంలో ఉన్న రెండు ఫౌంటెన్సును సక్రమమైన మార్గంలో చూడటం లో విఫలమైన మున్సిపాలిటీ కొత్తగా మూడు ఫౌంటెన్సు పెట్టడం చూస్తుంటే కేవలం వారి పర్సంటేజీల కోసమే ఇవి చేస్తున్నారా? అని ప్రజలు అనుకుంటున్నారు. పట్టణంలో 35 పైచిలుకు వార్డులతో ఏర్పడ్డ ఈ మున్సిపాలిటీలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. వాటిని పక్కకు పెట్టి పట్టణ సుందరీ కరణ పేరుతో కొత్త ఫౌంటెన్లు నిర్మించవలసిన అవసరం ఉందా అని పలు రాజకీయ సంఘాలు విమర్శిస్తున్నాయి.

**మిగతాది రేపు....**

## ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదని విమర్శలు

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరించాం. యుద్ధం చేయాలంటే ధైర్యం, వెన్నెముక, సరైన యుద్ధతంత్రం ఉండాలి. కేవలం నాలుగు రోజులు యుద్ధం చేసి, మధ్యలోనే ఎందుకు ఆపేశారో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభించే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం, యుద్ధాన్ని నిలిపివేసే సమయంలో ఎందుకు సంప్రదించలేదని ఆయన నిలదీశారు. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపించానని ప్రకటించారు. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు? ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం, మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా?" అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గతంలో ఇందిరా గాంధీ ప్రదర్శించిన ధైర్యాన్ని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. "భారత్ వైపు కన్నెత్తి చూస్తే కనుగుడ్లు పీకేస్తామని చైనాను ఇందిరాగాంధీ హెచ్చరించారు. నాడు యుద్ధం ఆపాలని అమెరికా అధ్యక్షుడు బెదిరించినా ఇందిరా గాంధీ లొంగలేదు. అలాంటి యుద్ధతంత్రాన్ని ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారు" అని అన్నారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాలంటే సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకోవాలని తాము మోదీకి సూచించామని తెలిపారు. 1971 యుద్ధంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాకిస్థాన్‌ను ఓడించిందని గుర్తుచేశారు."మేం నిర్వహించిన ఈ యాత్ర ఎన్నికలు, ఓట్ల కోసం కాదు. సైనికుల ఆత్మస్థైర్యం, దేశ ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమంటే అది చేతకాదు కానీ, కాంగ్రెస్‌ను విమర్శిస్తారు. యుద్ధంలో ఎన్ని రఫేల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పాలి" అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పాకిస్థాన్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధానికి హితవు పలికారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, ప్రధాని మోదీ కాలం చెల్లిన రూపాయి అని వ్యాఖ్యానించారు.ఈ జై హింద్ యాత్ర బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగింది. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడించినా, 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరి ప్రజలు ఎంపీగా గెలిపించారని, ఆ తర్వాత తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ప్రజల ముందుకొచ్చానని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు లష్కరే ఉగ్రవాదుల లొంగుబాటు

పహల్గామ్ ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిషేధిత లష్కరే తోయిబా (%ఝుంష్త్రఝుతీ-వ-ఝుఅఝు%) ఉగ్రవాద సంస్థకు చెందిన ఇద్దరు టెర్రరిస్టులు బస్కుచాన్ ప్రాంతంలో భద్రతా దళాల దగ్గర లొంగిపోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... "కశ్మీర్‌లోని షోపియాన్ జిల్లా బస్కుచాన్ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో స్థానికంగా ఉన్న తోటలో ఉగ్రవాదులు తలదాచుకున్నట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందింది. దాంతో వెంటనే భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో లష్కరే తోయిబాకు చెందిన ఇర్ఫాన్ బషీర్, ఉజైర్ సలామ్ లొంగిపోయారు. వారి నుంచి రెండు ఏకే 56 రైఫిళ్లు, 4 మ్యాగజైన్లు, 2 హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర మందుగుండు సామాగ్రితో పాటు కొంత నగదు స్వాధీనం చేసుకున్నాం. లొంగిపోయిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు" అని తెలిపారు. ఇక, పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో యాంటీ టెర్రర్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశామని అధికారులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 26 మంది ఉగ్రవాదులను అంతమొందించారు. ఈ నెల ప్రారంభంలో షోపియాన్, పుల్వామాలోని త్రాల్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఆరుగురు టెర్రరిస్టులను మట్టుబెట్టిన విషయం తెలిసిందే.

## మరో 44 స్పెషల్ రైళ్లు ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు శుభవార్త తెలిపింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాలకు వీక్లీ స్పెషల్ రైళ్లను నడిపేందుకు చర్యలు తీసుకుంది. మొత్తం 44 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది.విశాఖపట్నం నుండి బెంగళూరు (08581) మధ్య జూన్ 1 నుండి 29వ తేదీ వరకు ప్రతి ఆదివారం రైలు రాకపోకలు సాగిస్తుందని తెలిపింది. అదే విధంగా జూన్ 2 నుండి 30 వరకు ప్రతి సోమవారం బెంగళూరు నుండి విశాఖపట్నం (08582) మధ్య రైలు నడుస్తుందని వెల్లడించింది.విశాఖపట్నం నుండి తిరుపతి (08547) మధ్య రైలు జూన్ 4 నుండి జులై 30 వరకు ప్రతి బుధవారం, తిరుపతి నుండి విశాఖపట్నం (08548) మధ్య రైలు జూన్ 5 నుండి జులై 31 వరకు ప్రతి గురువారం, విశాఖపట్నం నుండి చర్లపల్లి (08559) మధ్య రైలు జూన్ 6 నుండి జులై 27 వరకు ప్రతి శుక్రవారం, చర్లపల్లి నుండి విశాఖపట్నం (08580) మధ్య రైలు జూన్ 7 నుండి జులై 26 వరకు ప్రతి శనివారం నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ప్రయాణికులు ఈ రైళ్ల సేవలను వినియోగించుకోవాలని కోరింది.చిన దక్షిణ మధ్య రైల్వే

## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు: రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు

భౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే దానంతట అదే తిరిగి వస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు.

## పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం: మోదీ

పహల్గామ్ ఉగ్రదాడిని మానవత్వంపై జరిగిన ఘోరమైన దాడిగా అభివర్ణించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఈ దాడిలో తల్లుల సిందూరాన్ని దూరం చేసిన వారికి 'ఆపరేషన్ సిందూర్' రూపంలో గట్టి సమాధానం ఇచ్చామని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు మన దేశాన్ని విభజించాలని చూశారని, మతం పేరుతో పాకిస్థాన్ విభజన రాజకీయాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. అయితే, భారతీయులంతా ఐక్యంగా నిలిచి వారి కుట్రలను తిప్పికొట్టారని, పాక్ వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేశామని గుర్తు చేశారు.సిక్కిం రాష్ట్ర 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో ప్రసంగించారు. వాస్తవానికి ఆయన సిక్కింలో నేరుగా పర్యటించాల్సి ఉన్నప్పటికీ, వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ పర్యటన రద్దయింది. దీంతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిక్కిం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. సిక్కింను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ఒక ముఖ్యమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. "సిక్కింను కేవలం భారతదేశానికే కాకుండా, యావత్ ప్రపంచానికి ఒక హరిత ఆదర్శ రాష్ట్రంగా (గ్రీన్ మోడల్ స్టేట్) అభివృద్ధి చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.కసిత్ భారత్ నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ, పేదలు, రైతులు, మహిళలు, యువత అనే నాలుగు బలమైన మూలస్తంభాలపై ఇది రూపుదిద్దుకుంటోందని ప్రధాని వివరించారు. సిక్కిం రైతులు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ఇది రాష్ట్రంలోని యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిక్కిం ప్రజలకు ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కొవిడ్ రోగిపై డాక్టర్ షాకింగ్ ఆదేశం, నాటి వైరల్ ఆడియోతో కేసు!

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో మానవత్వం మంటగలిసిపోయేలాంటి ఓ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రిలో పడకల కొరత కారణంగా, ఓ మహిళా కొవిడ్ రోగిని చంపేయాలంటూ ఓ సీనియర్ వైద్యుడు మరో వైద్యుడికి ఫోన్‌లో సూచించినట్లు ఆరోపణలు రావడం మహారాష్ట్రలో తీవ్ర కలకలం రేపింది. ఈ సంభాషణకు సంబంధించిన ఆడియో క్లిప్ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అసలేం జరిగిందంటే..వివరాల్లోకి వెళితే, 2021లో కరోనా వైరస్ రెండో దశ తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు ఈ షాకింగ్ సంఘటన చోటుచేసుకుంది. మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా ఉద్గిర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కొవిడ్ కేర్ సెంటర్‌లో రోగులతో కిక్కిరిసిపోయింది. ఆక్సిజన్, బెడ్ల కొరత తీవ్రంగా వేధిస్తున్న రోజులవి. ఆ సమయంలో జిల్లా అదనపు సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ శశికాంత్ దేశ్‌పాండే, అదే ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న మరో వైద్యుడు డాక్టర్ శశికాంత్ డాంగేకు ఫోన్ చేశారు.

## ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట

తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి, రాష్ట్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో ఈరోజు స్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, ఆయనకు తాత్కాలికంగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రోజుల్లోగా ప్రభాకర్ రావు భారతదేశానికి తిరిగి రావాలని, ఇక్కడికి వచ్చిన తర్వాత దర్యాప్తునకు సంపూర్ణంగా సహకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా, ప్రభాకర్ రావు భారత్ తిరిగి వచ్చేందుకు వీలుగా ఆయన పాస్‌పోర్ట్‌ను కూడా మంజూరు చేయాలని ఆదేశించింది. ప్రస్తుతం ఆయనపై ఎలాంటి కఠినమైన చర్యలు చేపట్టవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. మూడు రోజుల్లో ఇండియాకు రావాలని ప్రభాకర్ రావును ఆదేశించింది.

## ఉమ్మడి వరంగల్ కలెక్టర్ల పనితీరుపై మంత్రి పొంగులేటి తీవ్ర అసంతృప్తి

ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ల పనితీరుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రజలకు అత్యంత కీలకమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అనుమతుల మంజూరు ప్రక్రియలో నిర్లక్ష్యం తగదని అన్నారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని, జూన్ 6వ తేదీలోగా అర్హులైన వారి పూర్తి జాబితాను తయారు చేయాలని ఆయన గడువు విధించారు. కేవలం జాబితా మాత్రమే కాకుండా, సంబంధిత ప్రొసీడింగ్స్ కాపీలను కూడా జతచేసి అందించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.అదేవిధంగా, వ్యవసాయ సీజన్ సమీపిస్తున్న తరుణంలో రైతులను తీవ్రంగా నష్టపరిచే నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల బెడదపై కూడా మంత్రి దృష్టి సారించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా ఎరువులు విక్రయిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నకిలీ దందాను సమర్థవంతంగా అరికట్టేందుకు పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

## వీళ్లు అంతకంటే హానికరం... రాష్ట్రం నుంచి తరిమికొడదాం: సీఎం చంద్రబాబు

పాకిస్థాన్ ఉగ్రవాదులను ఏరిపారేసిన 'ఆపరేషన్ సింధూర్' తరహాలో రాష్ట్రంలో 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్' చేపట్టి, ఆర్థిక ఉగ్రవాదులను రాజకీయాల నుంచి తరిమికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదకరమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక నేరగాళ్లు సమాజానికి అంతకంటే ఎక్కువ హానికరమని ఆయన అన్నారు. కడప శివార్లలో గురువారం జరిగిన మహానాడు మూడో రోజు బహిరంగ సభలో ఆయన పార్టీ శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కుంభకోణాలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని చంద్రబాబు ఆరోపించారు. ప్రజలు నమ్మి ఓటేస్తే జె బ్రాండ్ల మద్యం, గంజాయి, డ్రగ్స్‌తో వారి ఆరోగ్యాలను నాశనం చేశారని విమర్శించారు. అడవులను ఆక్రమించి ఎస్టేట్‌లు నిర్మించుకున్నారని, కొండలు, చెరువులను కూడా కబ్జా చేశారని మండిపడ్డారు. ప్యాలెస్‌ల నుంచి ఎస్టేట్‌ల వరకు అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న వైకాపాకు ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. పార్టీ ఎలా ఉండాలో, పాలన ఎలా సాగాలో చెప్పడానికి టీడీపీ ఒక కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో, పార్టీ ఎలా నడపకూడదో చెప్పడానికి వైకాపా మరో కేస్ స్టడీ అని ఆయన వ్యాఖ్యానించారు.

## ధైర్యముంటే రేపే ఎన్నికలు నిర్వహించండి....

ధాని ఆరోపణలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అంతే ఘాటుగా బదులిచ్చారు. ప్రధాని వ్యాఖ్యలు దిగ్భ్రాంతికి గురిచేశాయని, ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా పోరాడుతున్న తరుణంలో, ఆపరేషన్ సిందూర్ వంటి సున్నితమైన అంశాలను బీజేపీ రాజకీయం చేయడం తగదని మండిపడ్డారు. ధైర్యముంటే రేపే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రధానికి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రజలు తన వెంటే ఉన్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ముర్షిదాబాద్, మాల్దాలలో జరిగిన మత ఘర్షణలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇవి నిదర్శనమని మోదీ అన్నారు. బెంగాల్ అనేక సంక్షోభాలతో సతమతమవుతోందని, ఉపాధ్యాయ నియామక కుంభకోణం వేలాది కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విషయంలోనూ న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. ఉగ్రవాదులకు సిందూరం శక్తిని చూపించామని, పాకిస్థాన్ ఉగ్రవాదానికి మాత్రమే ఆశ్రయం కల్పిస్తోందని ప్రధాని పేర్కొన్నారు.మరోవైపు, మమతా బెనర్జీ మాట్లాడుతూ, తమది మానవతా ప్రభుత్వమని, బీజేపీ విధానాలు విభజనవాదంతో కూడుకున్నవని ఆరోపించారు. మాల్దా, ముర్షిదాబాద్ అల్లర్లకు బీజేపీనే కారణమని ఆమె ప్రత్యారోపణ చేశారు. ఈ పరస్పర విమర్శలు, సవాళ్లతో బెంగాల్ రాజకీయాలు మరింత రసకందాయంలో పడ్డాయి.